విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి: 03 సంచిక: 44 ఎడిటర్: చింతమనేని అనిల్ కుమార్ గురువారం జులై 03 2025 పేజీలు: 8 వెల: రూ. 3/-

Vijayawada, Visakhapatnam, Ongole, Chittoor, Kadapa, Tirupati kurnool, Nandyal, Hyderabad, Anantapur,





## రైతులకు అందని హామీల పంట

### ఏడాది తర్వాతా నెరవేరని కూటమి వాగ్దానాలు!

"అన్నదాత సుఖీభవ" ఆచరణలో శూన్యం

రూ. 20,000 పెట్టుబడి సాయం ఏమైంది?

ధాన్యం కొనుగోళ్లలో తాత్కాలిక ఊరట

కౌలు, పాడి, ఆక్వా రైతులకు తప్పని నిరాశ

నెరవేరని కీలక హామీలు ప్రభుత్వ వైఖరిపై విమర్శలు

2లో పూర్తివివరాలు

ఏలూరు/రాజమండ్రి జులై 02 పెన్ సత్తా

"కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు గొప్పగా ప్రచారం చేసుకున్న సూపర్ సిక్స్ హామీలలో రైతులకు సంబంధించినవి చాలావరకు అమలుకు నోచుకోలేదు "అన్నదాత సుఖీభవ" ఈ పథకం కింద రైతులకు అందాల్సిన పెట్టుబడి సాయం ఒక్క రూపాయి కూడా వారి ఖాతాల్లో జమ కాలేదు. రైతులు ఈ హామీని గుర్తు చేస్తూ, తమ ఖాతాల్లో డబ్బు జమ చేయాలని నిరంతరం కోరుతున్నారు."

**ప్రతి పక్షాల విమర్శలు**

సీఎం చంద్రబాబుకు కంప్యూటర్లు, కంపెనీలే ముఖ్యమని అధిక శాతం రైతులు అభిప్రాయపడుతున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు కౌలు రైతుల సమస్యలపై గళమెత్తినా, అధికారంలోకొచ్చాక వారి గురించి మాట్లాడటం మానేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సినిమాల గురించి, సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారు, కానీ రైతుల గురించి ఒక్క మాటా లేదు!" అని ఆకువీడులో ఓ రైతు నిరాశగా అన్నారు. కమ్యూనిస్టు పార్టీలు, కాంగ్రెస్ అప్పుడప్పుడూ రైతుల సమస్యలపై మాట్లాడినా, అవి ఉద్యమ తరహాలో లేకపోవడంతో "అరణ్య రోదనలుగా" మిగిలిపోతున్నాయని, బలం సరిపోవడం లేదని కమ్యూనిస్టు రైతు సంఘ నాయకుడు జమలయ్య అభిప్రాయపడ్డారు చరిత్రహీనులుగా మిగులుతారా లేక ఇచ్చిన హామీలు నెరవేర్చి రైతుల జీవితాలను మారుస్తారా అని రైతాంగం నిలదీస్తోంది.

**సబ్సిడీతో పరికరాలు**

90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు, పాడి రైతులకు రూ. 2 లక్షల సబ్సిడీతో షెడ్ల నిర్మాణం వంటివి కేవలం ఎన్నికల హామీలుగానే మిగిలిపోయాయి. రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకు కూడా ఈ పథకాలు అందిన దాఖలాలు లేవని రైతులు స్పష్టం చేస్తున్నారు. 60 లక్షలకు పైగా ఉన్న పాడి రైతులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా ప్రభుత్వం నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కౌలు రైతుల సంక్షేమం**

రాష్ట్రంలో 40 లక్షల మంది కౌలు రైతులు ఉన్నా, వారిలో లక్ష మందికి కూడా గుర్తింపు కార్డులు ఇవ్వలేదు. కొత్త కౌలు చట్టం తెస్తామని చెప్పినా, అది కార్యరూపం దాల్చలేదు. గుర్తింపు కార్డులు లేకపోవడంతో పంట బీమా, బ్యాంకు రుణాలు వంటి ప్రయోజనాలు వారికి అందడం లేదు.

**ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత బీమా**

గత ఖరీఫ్, రబీ సీజన్లలో కరువు, తుఫాన్ల వల్ల నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా చేతులు దులుపుకుంది. ఉచిత పంట బీమా పథకాన్ని కూడా ఎత్తివేయడంతో నష్టపరిహారం అందకుండా పోయింది.

## రష్యాతో వ్యాపారం చేస్తే భారత్, చైనాల పై 500 శాతం పన్నులు



వాషింగ్టన్ : అమెరికా (వివాదాస్పద) నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదవిని చేపట్టిన దగ్గర్నుంచి తన నిర్ణయాలతో ప్రపంచ దేశాలను వణికించాలని చూస్తున్నారు. అంతేకాకుండ వివిధ కారణాలతో దేశాల మధ్య యుద్ధాలు జరగడం ఎక్కువ అయింది, వాటిలో అమెరికా జోక్యం ఎక్కువ అయింది. ప్రపంచ దేశాల పై ట్రంప్ విధించిన పన్ను టారిఫ్ లు ఈ నెల 9 నుంచి అమలు లోకి రానున్న నేపథ్యంలో ట్రంప్ ఏదేశం, ఏదేశంతో వ్యాపారం


మిగతా 2లో

## డబుల్ సంక్షేమాన్నిస్తున్నాం

**ఎవరుంటే మంచి జరుగుతుందో ఆలోచించాలి**

**సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా కుప్పంలో పర్యటించిన సీఎం చంద్రబాబు**

**స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రారంభం**



కుప్పం జులై 02: తాను అభివృద్ధిని ఒక యజ్ఞం తరహాలో చేస్తుంటే కొందరు రాక్షసుల్లా ప్రజలకు ఆ ఫలితాలు అందకుండా భగ్నం చేస్తున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని రకాలుగా అడ్డుపడినా ప్రజలకు సంక్షేమ ఫలితాలు అందించడమే తన లక్ష్యమని అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా సీఎం చంద్రబాబు కుప్పంలో పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కుప్పాన్ని స్వర్ణ కుప్పంగా మారుస్తామన్నారు. ప్రజలు కులమతాలు చూడకుండా ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలితాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా రూ.12,093 కోట్ల విలువైన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను సీం చంద్రబాబు ప్రారంభించారు. 3041 మంది లబ్ధిదారులకు కొత్తగా పింఛన్లు 1387 మంది దివ్యాంగులకు ఉపకరణాలను అందించారు. అనంతరం తుమ్మిశిలో నిర్వహించిన 'ప్రజావేదిక' సభలో

మిగతా 2లో

## కమలం వ్యూహం ఏంటి?

పీఎన్‌వీ మాధవ్‌తో ఏపీ బీజేపీకి కొత్త దిశ?

టీడీపీ,వైసీపీలకతీతంగా సమన్వయకర్తగా ఎంపిక!

మాధవ్‌తో బీజేపీ హైకమాండ్ కొత్త ఎత్తుగడ?

అందరివాడు అనిపించుకుంటారా?

బీజేపీకి కలిసొచ్చే అంశాలు ఏంటి?



విశాఖపట్టణం, జూలై 2, పెన్ సత్తా

భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడిగా పీఎన్వీ మాధవ్ ను నాయకత్వం ఎంపిక చేసింది. అయితే ఎవరికి వారు మాధవ్ మావాడే అంటూ ఓన్ చేసుకనే ప్రయత్నం చేస్తున్నారు. సోషల్ మీడియాలో టీడీపీ సానుభూతి పరులు చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు మాధవ్ అని కథనాలు వండి వారుస్తుంటే, మరొకవైపు వైసీపీ కూడా చంద్రబాబు వ్యతిరేక వర్గంలో మాత్రమే కాకుండా, జగన్ కు అనుకూలంగా మాధవ్ ఉంటారని లెక్కలు వేస్తున్నారు. ఇంతకూ మాధవ్ ఎంపిక ఎలా జరిగిందన్న దానిపై అనేక మంది రాజకీయ ఔత్సాహికులు ఆరా తీస్తున్నారు. పార్టీ అధినాయకత్వం మాత్రం మాధవ్ అందరి వాడు అని చెప్పి అధ్యక్ష పదవికి ఎంపిక చేసినట్లు కనపడుతుంది... ఆంధ్రప్రదేశ్ బీజేపీలో రెండు వర్గాలు ఉన్న మాట ఎవరూ కాదనలేరు. ఒకటి చంద్రబాబు అనుకూల వర్గం కాగా, మరొకటి జగన్ కు పరోక్షంగా మద్దతిచ్చే వర్గం. ఈ రెండు వర్గాలను కలుపుకుని వెళ్లేలా మాధవ్ ను ఎంపిక చేశారంటారు. మాధవ్ ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న నేత కావడంతో పాటు పార్టీకి లాయల్ గా ఉండటం కూడా అదనపు బలం అవుతుందని

మిగతా 2లో

## రాజీనామా వ్యక్తిగతం

**'ఎలాంటి బలవంతం లేదు'**

**ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ రాజీనామా**



2

రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో శాంతిభద్రతల విభాగం అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ సిద్ధార్థ్ కౌశల్ తన ఉద్యోగానికి స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంటర్న్‌షిప్ పేరుతో వెట్టిచాకిరి

**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి**



తాడేపల్లి జులై 02: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం– జనసేన– భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం పై వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి వరుస పోరాటాలకు దిగారు. వైద్య విద్యార్థుల ఉదంతం పై ఆయన స్పందించారు. విదేశాల్లో మెడికల్

మిగతా 2లో

## ఉలిక్కిపడ్డ రాయచోటి


**'ఉగ్ర కదలికలపై' పోలీసుల ఆరా**

**రాయచోటిలో చిక్కిన ఇద్దరు ఉగ్రవాదులు**

**30 ఏళ్లుగా తప్పించుకుంటూ రాయచోటిలోనే మకాం**

**రెండు ఇళ్లలో తనిఖీలు చేసిన పోలీసు, రెవెన్యూ అధికారులు**

2



## డబుల్ సంక్షేమాన్నిస్తున్నాం

చంద్రబాబు మాట్లాడారు. దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తయారు చేస్తామని చంద్రబాబు తెలిపారు. 3890 కోట్ల రూపాయలతో హంద్రినీవా పనులు పూర్తి చేస్తున్నామని కుప్పంలో చివరి ఆయకట్టు వరకూ నీళ్లు తీసుకువస్తామన్నారు. ఈ ఏడాదిలోనే కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు పారిస్తామని భరోసా ఇచ్చారు. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా రహదారులను సీసీ, బీటీ రోడ్లుగా మారుస్తున్నామన్నారు. కుప్పం నియోజకవర్గంలో ప్రతీ ఇంటిలోనూ వంట గ్యాస్ ఉందన్నారు. అభివృద్ధి చేసే వారికి మాత్రమే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుందని, అప్పు చేసి సంక్షేమం చేస్తామనటం ఏం పరిపాలన అని ప్రశ్నించారు. ప్రజలంతా ఆశీర్వదించడం వల్లే ఏడాదిగా సుపరిపాలనను రాష్ట్రంలో అందిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఒకటో తారీఖు వస్తే గ్రామాల్లో పండుగ వాతావరణం ఉందన్న సీఎం చంద్రబాబు దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా రూ.4000 పింఛన్ ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే డబుల్ సంక్షేమాన్ని ఇచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఉద్ఘాటించారు. ఏ ప్రభుత్వం ఉంటే తమకు మంచి జరుగుతుందో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రౌడీయిజం చేసేవారికి వారి జీవితంలో అదే చివరి రోజని చంద్రబాబు హెచ్చరించారు. నాయకుడంటే ఆదర్శంగా ఉండాలని కాని నేడు రాజకీయాలు నేరస్థులమయం అయ్యాయని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు.

## 21 నుంచి ఆగస్టు 21 వరకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

ఢిల్లీ: 2025 పార్లమెంటు వర్షాకాల సమావేశాల జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు జరగనున్నాయి. ఈ ప్రతిపాదినకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల దృష్ట్యా ఆగస్టు 13,14 తేదీల్లో సమావేశాలు ఉండవు అని రిజిజు తెలిపారు.ముందుగా ఈ సమావేశాలు ఆగస్టు 12తో ముగియనున్నట్లు పేర్కొన్నారు. కానీ ఇప్పుడు మరో వారం రోజుల పాటు పొడిగించారు. ప్రభుత్వం ముఖ్యమైన బిల్లులను ప్రవేశపెట్టేందుకు యోచిస్తోంది. అందులో అణుశక్తి రంగంలో ప్రైవేటు సెక్టర్ ప్రవేశాన్ని అనుమతించే చట్టాలు ఉన్నాయి. సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్, అటామిక్ ఎనర్జీ చట్టంలో సవరణలు చేయాలని అనుకుంటోంది. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన ప్రకటనను అమలు చేయడానికే ఈ వారం రోజుల వ్యవధిని పొడిగించినట్లు తెలుస్తోంది.పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యపై స్పష్టత ఇవ్వాలని కోరాయి. ట్రంప్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్య జరిగిన ఫోన్ సంభాషణను కూడా తెలపాలని పట్టుబట్టాయి. ఈ నేపథ్యంలోనే వర్షాకాల సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం ఉంది.

అయితే 2025లో జనవరి 31వ తేదీ- ఏప్రిల్ 4వ తేదీ మధ్యలో రెండు దశల్లో బడ్జెట్ సమావేశాలు జరిగాయి. అప్పుడే ఉభయసభల్లో వక్ఫ్ సవరణ బిల్లు ఆమెదం పొందింది. ఆ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదంతో బిల్లుగా మారింది. ఏప్రిల్ 8వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. ఆ సమావేశాల్లో త్రిభువన్ సహకారి విశ్వవిద్యాలయ బిల్లు 2025 కూడా ఆమెదం పొందింది

## రాజీనామా వ్యక్తిగతం

అమరావతి: రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో శాంతిభద్రతల విభాగం అసిస్టెంట్ ఇన్స్‌పెక్టర్ జనరల్ సిద్ధార్థ్ కౌశల్ తన ఉద్యోగానికి స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈయన 2012 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. శ్రీకాకుళం, పార్వతీపురం, నర్సీపట్నం, గుంతకల్, ప్రకాశం, కృష్ణ, కర్నూలు, కడప జిల్లాల్లో పని చేశారు. తన రాజీనామా స్వచ్ఛందంగా పూర్తిగా వ్యక్తిగత కారణాలతో, దీర్ఘకాలిక ఆలోచన తర్వాత తీసుకున్న నిర్ణయమని తన ప్రకటనలో స్పష్టం చేశారు.తన జీవన లక్ష్యాలు, కుటుంబ సభ్యుల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇటీవల కొన్ని వర్గాలు తన రాజీనామా వెనక ఒత్తిళ్లు, వేధింపులు ఉన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, అటువంటి ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని అన్నారు. అపోహలకు గురిచేసేలా ఆ ప్రచారం ఉందని, తన రాజీనామా స్వచ్ఛందంగా, స్వతంత్రంగా, ఎటువంటి బలవంతం లేకుండానే తీసుకున్నదని పునరుద్ఘాటించారు. సేవలో పని చేయడం తన జీవితంలో అత్యంత గౌరవప్రదమైన, తృప్తికరమైన అనుభవంగా పేర్కొన్నారు. తాను పని చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎప్పుడూ తన ఇంటిలా భావించానని, ఈ రాష్ట్ర ప్రజలపై తనకు ఎనలేని ప్రేమ, గౌరవం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, తన ఉన్నతాధికారులకు, సహచర అధికారులకు, ఉద్యోగులతో పాటు తనను ఆదరించిన ప్రజలందరికీ తన ప్రకటనలో హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అందరి మద్దతు, విశ్వాసమే తనను ఈ స్థాయికి తీసుకొచ్చిందన్నారు. ఇక నుంచి జీవితాన్ని కొత్త దారిలో, కొత్త లక్ష్యాలతో ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నానని, సమాజానికి మరో విధంగా సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నానని సిద్ధార్థ కౌశల్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతులకు అందని హామీల పంట

*ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా, రైతాంగానికి ఇచ్చిన కీలక హామీలు ఇంకా కాగితాలకే పరిమితమయ్యాయి. ముఖ్యంగా "అన్నదాత సుఖీభవ" పథకం కింద ప్రతి రైతుకు సంవత్సరానికి రూ. 20,000 పెట్టుబడి సాయం అందిస్తామన్న ప్రధాన వాగ్దానం అమలు కాలేదు. దీంతో రైతులు తీవ్ర నిరాశతో ఉన్నారు. ప్రభుత్వం 143 హామీలు నెరవేర్చామని చెబుతున్నా, రైతులకు సంబంధించిన హామీలు మాత్రం సున్నా అని రైతాంగం నిలదీస్తోంది.*

**ఆక్వా రైతులకు అందని ప్రయోజనాలు:** ఆక్వా రైతులకు విద్యుత్ యూనిట్‌కు రూ. 1.50, ట్రాన్స్‌ఫార్మర్ ధర తగ్గింపు వంటి హామీలు కూడా నెరవేరలేదు. అంతర్జాతీయ మార్కెట్లో రొయ్యల ధర రూ. 1,050 వరకు పలుకుతుంటే, కంపెనీలు రూ. 500 కంటే తక్కువకు కొంటున్నాయని ఆక్వా రైతులు వాపోతున్నారు.

**రాయలసీమ హామీలు:** రాయలసీమను విత్తన రాజధానిగా, హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని హామీ ఇచ్చినా, రైతుల భూములను సోలార్, గ్రీన్ ఎనర్జీ కంపెనీలకు అప్పగిస్తున్నారని ఈ ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు. కోత మామిడికి సరైన గిట్టుబాటు ధర (కిలో రూ. 5 మాత్రమే) లభించడం లేదు.

**మద్దతు ధర సమస్యలు:** ప్రభుత్వం పెసర (రూ. 8682), మినుము (రూ. 7400), ఎర్ర శెనగ (రూ. 5440) వంటి పంటలకు మద్దతు ధరలు ప్రకటించినా, అవి రైతులకు అందడం లేదు. వ్యాపారులు, దళారులు కనీసం రూ. 1500 తక్కువకు కొంటున్నారని రైతులు ఆందోళనగా చెబుతున్నారు. కనీస మద్దతు ధరను అమలు చేయించే వ్యవస్థ కొరవడిందని ఆరోపణలున్నాయి.

**ధాన్యం సేకరణలో కొంత ఉపశమనం**

అయితే, ధాన్యం సేకరణ విషయంలో మాత్రం కూటమి ప్రభుత్వం పట్ల రైతులు కొంత సంతృప్తిగా ఉన్నారు. పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడైనట్లు, ధాన్యం సేకరణ తర్వాత నగదు చెల్లింపులు వెంటనే జరుగుతున్నాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం 55,57,525 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 8,50,342 మంది రైతులకు రూ. 13,584 కోట్లు చెల్లించింది. గత ప్రభుత్వం బకాయి పడిన రూ. 1674 కోట్లు కూడా చెల్లించడంతో ఈ విషయంలో రైతులకు ఎలాంటి ఫిర్యాదూ లేదు.

# కమలం వ్యూహం ఏంటి ?

పార్టీ నమ్మింది. రెండు వర్గాలను సమంగా చేరదీసి పార్టీని ముందుకు నడిపే వ్యక్తి కోసం నాయకత్వం ఎంపిక చేసిందంటున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు పగ్గాలు అప్పగిస్తే వారు ఒకవైపు మొగ్గు చూపే అవకాశముందని భావించిన పార్టీ నాయకత్వం తెలివిగా మాధవ్ ను ముందు పెట్టి కథను నడిపించాలని డిసైడ్ అయింది. మాధవ్ ఎవరికి అనుకూలం కాదు. అలాగే ఎవరికీ వ్యతిరేకం కాదు. పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర నాయకత్వం ఆదేశాలను అమలు చేసేందుకు ఆయన ప్రయత్నిస్తారంటున్నారు. తొలి నుంచి మాధవ్ ఫ్యామిలీ చరిత్ర పరిశీలించినా ఐదు దశాబ్దాల నుంచి ఆ కుటుంబం బీజేపీలోనే ఉంది. పార్టీ గట్టు దాటి బయటకు అడుగు మోపే వ్యక్తి కాదు. అలాగే యువకుడు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు అందరినీ మెప్పించి, ఒప్పించి రాజకీయంగా పార్టీలో సమస్యలు తలెత్తినా ఢిల్లీ వైపు చూడకుండా చేయడంలో దిట్ట అని పార్టీ కేంద్ర నాయకత్వం నమ్మింది. అందుకే మాధవ్ ఎంపిక జరిగిందన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలిసింది. మరి మాధవ్ నాయకత్వంలో బీజేపీ ఏ విధంగా ముందుకు వెళుతున్నది చూడాల్సి ఉంది.

# రష్యాతో వ్యాపారం చేస్తే భారత్, చైనాల పై 500 శాతం పన్నులు

చేయాలో కూడా ఆయనే చెపుతున్నారు, ఆలా చేయకపోతే భారీగా పన్నులు వేస్తామని బెదిరిస్తున్నారు. ప్రస్తుతం ఆవిధంగా ట్రంప్ భారత్, చైనాల పై వాణిజ్య పన్నుల పిడుగు వేయాలనే యోచనలో ఉంన్నాడు. రష్యా ఆయిల్, విద్యుత్ ఉత్పత్తుల్ని దిగుమతి చేసుకుంటే భారత్, చైనా దిగుమతుల పై 500 శాతం అమెరికా పన్నులను విధింస్తామని, ఈ మేరకు అమెరికా అధ్యకుడు ట్రంప్ సంకేతాలిచ్చారు. ట్రంప్ రష్యాను టార్గెట్‌గా చేసుకునే సుంకాలు అత్యధికంగా విధించే సెనేట్ బిల్లుకు ఆయన ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని అమెరికా సెనేటర్ లిండ్సే గ్రాహమ్ ఆదివారం ఎబిసి న్యూస్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యా -ఉక్రెయిన్ యుద్ధంలో పెద్ద ముందడుగు వేశారు. ఈ క్రమం లోనే ఉక్రెయిన్‌తో చర్చలు జరపడానికి ట్రంప్ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ సెనెట్ బిల్లు ప్రవేశపెట్టాలని తనను కోరినట్లు గ్రాహమ్ ఈ ఇంటర్వ్యూలో వెల్లడించారు. అయితే రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలిపివేయాలనే చర్యల్లో భాగంనే ట్రంప్ ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు గ్రాహమ్ తెలిపారు. ఈ నేపథ్యం లోనే యుద్ధానికి సహకరిస్తున్న భారత్, చైనాల పై ట్రంప్ బెదిరింపు వ్యాఖ్యలు చేశారు. మీరు రష్యా నుండి ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్ కు సహాయం చేయకపోతే, అమెరికా లోకి వచ్చే మీ ఉత్పత్తుల పై 500 శాతం సుంకం ఉంటుందన్నారు. భారత్, చైనా పుతిన్ చమురులో 70 శాతం కొనుగోలు చేస్తాయని. వాటితో పుతిన్ యుద్ధాన్ని కొనసాగిస్తున్నాడని గ్రాహమ్ ఈ ఇంటర్వ్యూలో తెలిపారు. అయితే ఈ బిల్లు కాంగ్రెస్‌లో అమోదం పొంది చట్టమైతే దాని పై సంతకం చేయాలా వద్దా అని ట్రంప్ నిర్ణయించు కోవచ్చు అని గ్రాహమ్ నొక్కి చెప్పారు. రష్యా పై ఆంక్షల్ని విధించే ఈ బిల్లుకు 84 మంది సెనేటర్లు మద్దతివ్వనున్నారు. ఈ బిల్లు రష్యా, చైనాల పై ఎకానమీ బంక్ బస్టర్‌గా నిలుస్తుంది. బహుశా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని నేను అనుకుంటున్నాను అని గ్రాహమ్ ఇంటర్వ్యూలో తెలిపారు. గ్రాహమ్ వ్యాఖ్యల పై పుతిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ స్పందించారు. అమెరికా సెనేటర్ వైఖరి రష్యాకు తెలుసని, గ్రాహమ్ ప్రకటనను కూడా గమనించామని పెస్కోవ్ పేర్కొన్నారు. సెనేటర్ల అభిప్రాయాలు మాకు బాగా తెలుసు, ప్రపంచం మొత్తానికి బాగా తెలుసు. అతను రష్యన్లను తీవ్రంగా వ్యతిరేకించే గ్రూపుకి చెందినవాడు. రష్యాను ఇబ్బంది పెట్టాలని ఆయన ఇష్టం అయితే, ఈ ఆంక్షలు చాలాకాలం క్రితమే విధించబడేవి. యుద్ధానికి పరిష్కారమే కోరుకుంటే అమెరికా ఉక్రెయిన్‌కు సహాయపడి ఉండేదా? అలాంటి కార్యక్రమాలను ప్రారంభించేవారు తమను తాము వేసుకోవాల్సిన ప్రశ్న అది అని డిమిత్రీ ధీటుగా బదులిచ్చారు. ఒక్క రష్యా నుంచి భారత్ 72 శాతం ముడి చమురును కొనుగోలు చేస్తోంది.

# ఇంటర్న్‌షిప్ పేరుతో వెట్టి చాకిరి: వైఎస్ జగన్

కోర్సు పూర్తి చేసిన విద్యార్థుల పై పోలీసులతో దాడులు చేయిస్తారా అంటూ ప్రశ్నించారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ గైడ్ లైన్స్ ప్రకారం వాళ్లంతా ఇక్కడ ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేషన్ (ఎఫ్ఎంజి) ఎగ్జామ్‌లో ఉత్తీర్ణులైన తరువాత, ఇక్కడే ఇంటర్న్ షిప్ పూర్తిచేసినా, ఎందుకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్ ఇవ్వట్లేదని నిలదీశారు. ఇంటర్న్ షిప్ పేరుతో దీర్ఘకాలం వెట్టి చాకిరి చేయించుకుంటూ, ప్రైవేటు మెడికల్ కాలేజీలకు లాభం చేకూర్చేలా, ఉద్దేశ పూరకంగా వీరికి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్ ఇవ్వకపోవడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తమ పిల్లలను డాక్టర్లుగా చూడాలని తల్లిదండ్రులు అప్పులు చేసి, ఆస్తులు అమ్మి తమ పిల్లలను విదేశాలకు పంపించారని, వాళ్లంతా కష్టపడి చదువుకుని కోర్సులు పూర్తిచేశారని అన్నారు. అలాంటి వారి కెరీర్ ను నాశనం చేయడం ఎంతవరకు సమంజసం? వారిని నిరుత్సాహ పరచాలన్నది ప్రభుత్వ ప్లాన్‌లో భాగం కాదా అని జగన్ నిలదీశారు. డాక్టర్లు కావాలనుకుంటున్న పిల్లలు విదేశాలకు వెళ్లి చదువుకునే ఇబ్బందుల్లేకుండా, ఇక్కడే, మన రాష్ట్రం లోనే, ప్రభుత్వరంగంలో 17 కాలేజీలను, వాటిద్వారా 2,550 సీట్లను తీసుకు వచ్చేలా గతంలో తమ ప్రభుత్వం పనులు చేసి, అందులో అయిదు కాలేజీలను ప్రారంభించిందని గుర్తు చేశారు. మిగిలిన కాలేజీలను కూడా పూర్తిచేసే స్థాయికి తాము తీసుకువెళ్తే, టీడీపీ కూటమి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా అడ్డుకుందని జగన్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం సీట్లు కేటాయిస్తే, వాటిని వద్దు అన్న ప్రభుత్వం దేశ చరిత్రలో ఇదొక్కటేనని చెప్పారు. అవినీతి కోసం స్కామ్ లు చేస్తూ ఆ కాలేజీలను ప్రయివేటీకరించే కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. పులివెందుల మెడికల్ కాలేజీకి ఎన్ఎంసీ కేటాయించిన సీట్లను కూడా వద్దు అంటూ తిరిగి లేఖ రాసి, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు జగన్. ఇప్పుడు దేశం కాని దేశం వెళ్లి అక్కడ ఖర్చులు తగ్గించుకుని, కష్టపడి కోర్సులు పూర్తి చేసి వస్తే, వారికి పీఆర్ నంబర్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ఇంటర్న్ షిప్ పూర్తి చేసిన వారికి వెంటనే రిలీవింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, ఎన్ఎంసీ గైడ్ లైన్స్ ప్రకారం ఎఫ్ఎంజీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వీరికి వెంటనే పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఉలిక్కిపడ్డ రాయచోటి

రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఇద్దరు ఉగ్రవాదులు 30 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలోనే మకాం వేసి ఉన్నారనే సమాచారం బయటికి పొక్కడంతో ప్రజలంతా ఆందోళన చెందుతున్నారు. రాయచోటిలోని కొత్తపల్లి ప్రాంతంలో ఇళ్లు అద్దెకు తీసుకుని చీరల వ్యాపారం చేసుకుంటున్న సోదరులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీ తెరవెనక భారీ బాంబు పేలుళ్లకు కుట్ర పన్నినట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో గుర్తించింది.ప్రధానంగా 2011లో బీజేపీ అగ్రనేత ఎల్‌కే ఆడ్వాణీ రథయాత్ర సందర్భంగా మధురైలో బాంబులు పేల్చడానికి కుట్ర పన్నారు. రథయాత్రలో పైపు బాంబుతో పేలుళ్లు జరపాలని పథక రచన చేయగా నాడు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో బాంబులను నిర్వీర్యం చేశారు. 1995లో చెన్నైలోని చింతాద్రిపేట హిందూమున్నాని కార్యాలయంపై బాంబు దాడి కేసులోనూ ఇద్దరు సోదరులు నిందితులుగా ఉన్నారు.అదే ఏడాది పార్సిల్ బాంబు పేల్చిన కేసులోనూ 1999లో చెన్నై, తిరుచ్చి, కోయంబత్తూర్, కేరళ ప్రాంతాల్లో వరసగా ఏడు చోట్ల బాంబు పేలుళ్లు జరిపిన ఘటనలో వీరిద్దరూ ప్రధాన నిందితులు. 2012లో తమిళనాడులోని వేలూరులో డాక్టర్ అరవిందరెడ్డిని హత్య చేయడంలోనూ వీరిపై కేసులు ఉన్నాయి. 2013లో బెంగళూరు మల్లేశ్వరం బీజేపీ కార్యాలయంపై బాంబు పేలుళ్ల కేసులో నిందితులుగా ఉన్నారు. 1999లో తమిళనాడు, కేరళలో బాంబులు పేల్చడానికి కుట్ర పన్నిన ఘటనలో వీరిపై అభియోగాలున్నాయి. సోదరులిద్దరిపై తమిళనాడులో పది వరకు కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిని పట్టుకోవడానికి తమిళనాడు ప్రభుత్వంతోపాటు కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు కోట్ల రూపాయల రివార్డు కూడా ప్రకటించారు. తమిళనాడు నుంచి తప్పించుకుని వచ్చిన తీవ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీ ఎవరికి అనుమానం రాకుండా 30 ఏళ్లుగా రాయచోటిలో నివాసం ఉంటున్నారు. స్థానిక మహిళలను వివాహం చేసుకొని అద్దె ఇళ్లలో నివాసం ఉంటూ చీరల వ్యాపారం చేస్తున్నారు.అయితే తెరవెనక తీవ్రవాద చర్యలు బలంగానే చేస్తున్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో వర్గాలు గుర్తించాయి. రాయచోటిలో ఉన్నారని ఐబీ పక్కా సమాచారం సేకరించింది. వారిని పట్టుకోవడానికి ఐబీ అధికారులు రెండు నెలల నుంచి రాయచోటిలో మకాం వేశారు. మారువేషాలతో తిరుగుతూ, చిరుతిండ్లు విక్రయిస్తూ ఉగ్రవాదుల కదలికలు, వారి ఇళ్లపై నిఘా పెట్టారు. ఎట్టకేలకు నిందితుల ఇళ్లను గుర్తించి స్థానిక పోలీసుల సహకారంతో ఇద్దరిని అరెస్ట్ చేసి చెన్నైకి తరలించారు. వీరి ఇళ్లలో పోలీసులు, ఐబీ అధికారులు తనిఖీలు చేయగా తీవ్రవాద కార్యకలాపాలకు సంబంధించి పుస్తకాలు, మందుగుండు సామగ్రి లభ్యమైనట్లు తెలిసింది. కొన్ని పేలుడు పదార్థాల సామగ్రిని జిల్లా ఎస్పీ కార్యాలయానికి తరలించి వాటిని నిర్వీర్యం చేసే ప్రక్రియ చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై అన్నమయ్య జిల్లా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు కలిసి కొత్తపల్లిలో నివాసముంటున్న ఉగ్రవాదుల నివాసాల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా రెండు ఇళ్లలో పంచనామా నిర్వహించి పలు పుస్తకాలు, డాక్యుమెంట్లు, సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ ఇళ్లకు తాళాలు వేశారు. మరోవైపు ఉగ్రవాదుల కుటుంబం ఎవరితోనూ మాట్లాడే వాళ్లు కాదని స్థానికులు చెబుతున్నారు.

# నిత్యావసర ధరల పై జీఎస్టీ స్లాబ్‌ను తగ్గించనున్న కేంద్రం

## భారీగా తగ్గనున్న నిత్యావసర ధరలు.

**న్యూ ఢిల్లీ :**

దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పబోతోంది. పలు నిత్యావసర వస్తువుల పై ఉన్న గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్‌ను తగ్గించనుంది. 12 శాతం జీఎస్టీ స్లాబ్ ను తొలగించాలని కేంద్రం భావిస్తోందట. అలా కుదరకపోతే 12 శాతాన్ని 5 శాతానికి కుదించాలని చూస్తోందట. ప్రస్తుతం 12 శాతం జీఎస్టీ స్లాబ్ లో దిగువ, మధ్య తరగతి కుటుంబాల వారు ఉపయోగించే నిత్యావసర వస్తువులు అధికంగా ఉన్నాయి. ప్రభుత్వం వాటి జీఎస్టీలో మార్పులు తీసుకువస్తే ఆ వస్తువుల ధరలు భారీగా తగ్గనున్నాయి. 12 శాతం శ్లాబ్ లో మార్పులు తీసుకువస్తే కేంద్ర ప్రభుత్వం పై వేల కోట్ల భారం పడనుంది. దాదాపు 40 వేల కోట్ల నుంచి 50 వేల కోట్ల ఆర్థిక భారం పడనుంది. అయినప్పటికి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కేంద్రం ఈ మార్పుకు శ్రీకారం చుట్ట బోతోంది. వస్తువుల వినియోగాన్ని మరింత పెంచే ఆలోచనతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోబోతోంది. వస్తువుల ధరలు తగ్గితే అమ్మకాలు పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. అమ్మకాలు పెరిగితే జీఎస్టీ వసూళ్లు కూడా పెరుగుతాయని అనుకుంటోంది. ఇక, జీఎస్టీలో మార్పుల గురించి కొద్ది రోజుల క్రితమే ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ హింట్ ఇచ్చారు. మధ్య



తరగతి కుటుంబాలకు ఊరట నిచ్చేలా జీఎస్టీలో మార్పులు ఉంటాయని చెప్పారు. దీనివల్ల వీటి ధరలు తగ్గనున్నాయ్.. టూత్ పేస్ట్, టూత్ పౌడర్, గొడుగులు, కుట్టు మిషన్లు, ప్రెషర్ కుక్కర్, ఇతర వంట ఇంటి సామాన్లు, ఎలక్ట్రిక్ ఐరన్ బాక్సులు, గీజర్లు, తక్కువ కెపాసిటీ కలిగిన వాషింగ్ మిషన్లు, సైకిల్లు, 1000 రూపాయలకు పైన ధర ఉన్న రెడీమేడ్ బట్టలు, 500 నుంచి 1000 రూపాయల మధ్య ధర ఉన్న పాద రక్షలు, స్టేషనరీ ఐటమ్స్, వ్యాక్సిన్లు, సిరామిక్ టైల్స్, వ్యవసాయం పరికరాలు తదితర వాటి పై ధరలు తగ్గుతాయి.

# మళ్లీ మాటమార్చిన బిలావల్ భుట్టో

## ఉగ్రవాదం పై ఉమ్మడి పోరాటం చేద్దామని పిలుపు

ఇస్లామాబాద్: భారత్-పాక్ మధ్య ఇటీవల నెలకొన్న ఉద్రిక్తతలు, సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేయడం పై నోరు పారేసుకున్న పాకిస్థాన్ మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో మరోసారి యూ టర్న్ తీసుకున్నారు. ఉగ్రవాదం పై సంయుక్త పోరాటం చేద్దామని భారత్‌కు పిలుపునిచ్చారు. ఉగ్రవాదం పై పోరాటం, ప్రాంతీయ శాంతిని పొందించడం ద్వారా చారిత్రక, అసాధారణ భాగస్వామ్యాన్ని పటిష్టం చేసేందుకు పాకిస్థాన్ తో కలిసిరావాలని భారత్ ను కోరారు. పాకిస్థాన్ ఫైటింగ్ వార్ ఫర్ ది వరల్డ్ ఎగైనెస్ట్ టెర్రరిజం అనే అంశం పై ఇస్లామాబాద్ పాలసీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, విభేదాలకు అతీతంగా పరస్పర సహకారానికి ముందుకు రావాలని ఇండియాను కోరారు. ఉగ్రవాదం పై సంయుక్త పోరాటంలో ఇండియాతో చారిత్రక, అసాధారణ భాగస్వామానికి పాకిస్థాన్ సిద్ధంగా ఉంది, ప్రతికూలతల వల్ల కలిసొచ్చేదేమీ లేదన్నారు. ఉగ్రవాదం అనే ప్లేగు మహమ్మారి నుంచి లక్షలాది మందిని కాపాడేందుకు ఇరుగుపొరుగు దేశాలు నైతిక, నాకరికతా బాధ్యతలు షేర్ చేసుకోవాల్సి ఉంటుంది. ఘర్షణాత్మక వైఖరిని భారతదేశ న్యాయకత్వం విడిచిపెట్టాలి అని భుట్టో అన్నారు. కశ్మీర్ వివాదం, పహల్గాం ఉగ్రదాడి అనంతరం సింధు జలాల



ఒప్పందం నిలిపివేత వంటి అంశాలతో సహా చిరకాల సమస్యలను పరిష్కరించు కోవాల్సిన అవసరం ఉందని భుట్టో పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కశ్మీర్ అంశాన్ని ఇరుదేశాలు పరిష్కరించు కోవాలని, జలాలకు సంబంధించిన ఉద్రిక్తతలు తగ్గేందుకు సహకరించు కోవాలని సూచించారు. హిమాలయాల కంటే ఎత్తుగా శాంతిని నెల కొలుపుదాం. సింధు నాగరికతతో వేళ్లూనుకున్న సంప్రదాయాన్ని తిరిగి నెల కొలుపుదాం అని, స్నేహహస్తం చాపడం బలహీనత కాదు తెలివైన పని అని భుట్టో అన్నారు. పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) చైర్మన్ అయిన బిలావల్ భుట్టో ఇటీవల సింధు జలాల ఒప్పందం రద్దు పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నదిలో మా జలాలు పారకపోతే మీ రక్తం పారుతుంది అంటూ భారత్ పై అక్కసు వెళ్లగక్కారు. ఈ వ్యాఖ్యల పై తీవ్ర వ్యతిరేకత రావడంతో వెనక్కి తగ్గారు. ఇది తన వ్యక్తిగత అభిప్రాయం కాదని, ప్రజల అభిప్రాయాన్ని తాను చెప్పానని మాట మార్చారు.

# వైసీపీ చేసింది తక్కువ, ప్రచారం ఎక్కువ: పరిటాల శ్రీరామ్

## గతంలో మేము చేసింది చెప్పుకోక ఓటమి చూశాం.

**ధర్మవరం పెన్ సత్తా జులై 02:**

రాష్టంలో కూటమి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించిన పరిటాల శ్రీరామ్.ప్రతి బూత్ ఇన్ ఛార్జి 10 రోజుల్లో కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్న శ్రీరామ్.గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు చేసిన మంచి తక్కువ, చెప్పుకుంది మాత్రం ఎక్కువ అని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన ధర్మవరంలో బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం పై ధర్మవరం లోని శ్రీమారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణమండపంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం లోని నాలుగు మండలాలు, పట్టణ నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 2014 లో టీడీపీ అధికారం లోకి వచ్చినప్పుడు రాష్ట్రం చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందన్నారు. కానీ అన్ని అధిగమించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు గతంలో ఎప్పుడూ లేని విధంగా సంక్షేమ పథకాలు కూడా పెద్ద ఎత్తున ఇచ్చారన్నారు. కానీ ఎన్నికల సమయానికి మనం అది సరిగ్గా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోవడం వలనే ఆ రోజు ఓటమి చూశామన్నారు. కానీ అలాంటి తప్పు మరోసారి జరగకుండా ఉండకూడదనే ముఖ్యమంత్రి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ ఏడాదిలో కాలంలో మెగా డీఎస్సీ మొదలుకొని అన్న క్యాంటీన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పింఛన్లు 4 వేలకు పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటివి ఎన్నో చేశారన్నారు. దీంతో పాటు రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో ఇప్పటికే లక్షలాదిగా ఉద్యోగాల కల్పన జరుగుతోందన్నారు. ఇంత మంచి చేసినప్పుడు మనం ప్రజల వద్దకు వెళ్లి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఏడాది తర్వాత మనం ప్రజల్లోకి వెళ్లే అవకాశం వచ్చిందని, అందునా వారికి చేసిన మంచి గురించి చెప్పడానికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇందులో బూత్ ఇన్ ఛార్జిలది చాలా కీలక పాత్ర అన్నారు. ఒక్కో బూత్ ఇన్ ఛార్జి కనీసం రోజుకు 50 కుటుంబాల వద్దకు వెళ్లాలన్నారు. నాలుగైదు నిమిషాలు మాట్లాడి వారికి అందిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గురించి వివరించాలన్నారు. ఇలా రోజుకి 50 చొప్పున పూర్తి చేస్తే తమ







బూత్ మొత్తం ఆరేడు రోజుల్లో పూర్తి చేయవచ్చన్నారు. అందుకే కార్యక్రమం ప్రారంభించిన రోజు నుంచి 10 రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. ఎవరైనా నిర్లక్ష్యంగా ఉన్నా, చేయలేమనుకున్నా దీని నుంచి తప్పుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, అందుకే అందరూ సీరియస్ గా తీసుకోవాలన్నారు. గ్రామ, క్లస్టర్, మండల ఇన్ ఛార్జిలు కూడా ఇందులో పాల్గొనన్నారు. కేవలం చేసింది చెప్పడమే కాకుండా రానున్న నాలుగేళ్లలో ఏం చేస్తామో కూడా వివరించాలన్నారు. అంతే కాకుండా ప్రజలకు పథకాలు అందకపోతే, ఎందుకు అందలేదు దీనిని ఎలా పరిష్కరించాలన్నది కూడా మనం చూడాలన్నారు. ఈ బాధ్యత కూడా మన పై ఉంటుందని శ్రీరామ్ అన్నారు.17 వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు ప్రారంభం. నియోజకవర్గానికి సంబంధించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని పట్టణం లోని 17 వ వార్డులో పరిటాల శ్రీరామ్ లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శ్రీరామ్ ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్ని, అభివృద్ధి కార్యక్రమాల్ని వివరించారు. అలాగే ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. కొన్ని చోట్ల సంక్షేమ పథకాలు అందలేదని చెప్పగా, ఆ సమస్యలను రాసుకున్నారు. మరికొన్ని చోట్ల సమస్యల్ని కూడా శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏడాది పాలన పై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాల కారణంగా కొందరికి పథకాలు అందలేదన్నది తమ దృష్టికి వచ్చిందని, అధికారులతో మాట్లాడి వారికి పథకాలు అందేలా చూస్తామన్నారు. ముఖ్యంగా పింఛన్లు, తల్లికి వందనం పథకాల విషయంలో ప్రజలు పూర్తిగా సంతృప్తిగా ఉన్నారన్నారు. అయితే ఇంకా నాలుగేళ్లలో ధర్మవరంలో చేయాల్సిన అభివృద్ధి చాలా ఉందని శ్రీరామ్ అన్నారు.

# మండల ఈవోపీఆర్డి మహేష్ బదిలీ

**చోడవరం పెన్ సత్తా జూలై2:**

మండల ఈఓపిఆర్డిగా పనిచేస్తున్న ఓ.మహేష్ జీకే వీధి మండలానికి బదిలీ కాగా, చోడవరం మండల ఈఓపిఆర్డి గా అర్జునరావు బదిలీపై వచ్చారు. చోడవరం మండలంలో పనిచేసి అధికారుల వద్ద, ప్రజల వద్ద మంచి మన్ననలు పొందిన ఈవోపీఆర్డి ఓ.మహేష్ ను చోడవరం సచివాలయం



ఈవో కె.శ్రీనివాసరావు, సిబ్బంది కంప్యూటర్ నాయుడు, గండి నాయుడు తదితరులు ఘనంగా సత్కరించి ఆయన సేవలు కొనియాడారు.

# పరువునష్టం కేసులో విచారణ వాయిదా

**న్యూ ఢిల్లీ :**

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై దాఖలైన పరువు నష్టం కేసు విచారణను సుల్తాన్ పూర్ లోని ఎంపి-ఎమ్మెల్యే కోర్టు బుధవారం జులై 14 కి వాయిదా వేసింది. ఈ కేసుకు సంబంధించి నేడు ఒక సాక్షిని విచారించాల్సి వుందని, కానీ ఆయన హాజరు కాకపోవడంతో విచారణను వాయిదా వేయాల్సి వచ్చిందని బిజెపి ఎమ్మెల్యే విజయ్ మిశ్రా తరపు న్యాయవాది సంతోష్ కుమార్ పాండే పేర్కొన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అమిత్‌షా పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ విజయ్ మిశ్రా రాహుల్ గాంధీ పై ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి ఎంపి-ఎమ్మెల్యే కోర్టు 2023 డిసెంబర్‌లో రాహుల్ కి సమన్లు జారీ చేసింది. 2024 ఫిబ్రవరిలో రాహుల్ గాంధీ కోర్టు ఎదుట లొంగిపోగా, రూ.25,000 చొప్పున రెండు పూచీకత్తుల పై బెయిల్ మంజూరు చేసింది. అదే ఏడాది జులై 26న కోర్టులో రాహుల్ గాంధీ తన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. తాను నిర్దోషినని, ఈ కేసు తన పై జరిగిన రాజకీయ కుట్రలో భాగమని అన్నారు.



# షేక్ హసీనాకు 6 నెలల జైలు శిక్ష


బంగ్లాదేశ్ : కోర్టు ధిక్కరణ కేసులో బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్షను బుధవారం బంగ్లాదేశ్ కోర్టు విధించింది. అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐ సి టి) ఈ తీర్పును ప్రకటించింది. అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్-1 ఛైర్మ జస్టిస్ ఎండీ గోలాం మోర్తుజా మొజుందర్ నేతృత్వం లోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం షేక్ హసీనాకు 6 నెలల శిక్షను ఖరారు చేసింది. షేక్ హసీనాకు విధించిన శిక్ష ఆమె అరెస్ట్ లేదా లొంగిపోయిన రోజు నుంచి అమల్లోకి వస్తుంది. షేక్ హసీనాతో పాటు గాయీబంధా లోని గోబిందా గంజ్ కు చెందిన షకీల్ అకాండ్ బుల్బుల్ కు కూడా అదే కోర్టు ధిక్కరణ నియమం కింద రెండు నెలల జైలు శిక్షను ట్రిబ్యునల్ విధించింది. బుల్బుల్ ఢాకాకు చెందిన రాజకీయ వ్యక్తి అవామీ లీగ్ విద్యార్థి విభాగమైన బంగ్లాదేశ్ ఛాత్ర లీగ్(బిసిఎల్)తో సంబంధం కలిగి ఉన్నాడు. గతేడాది అక్టోబర్‌లో షేక్ హసీనా, షకీల్ బుల్బుల్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ లీక్ కావడం, దాని పై ఆధారాలు వెలుగు లోకి రావడంతో ఆమె పై కోర్టు ధిక్కార కేసు నమోదైంది. ఆ ఆడియోలో షేక్ హసీనాగా గుర్తించబడిన ఒక గొంతు ఇలా అన్నట్లు నివేదించబడింది. నా పై 227 కేసులు దాఖలయ్యాయి. కాబట్టి నాకు 227 మందిని చంపడానికి లైసెన్స్ లభించింది అన్నట్లు ఈ లీకైన ఆడియోలో ఉంది. ఈ ప్రకటన కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు ప్రాసిక్యూషన్ వాదించింది.గతేడాది రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని పదవిని కోల్పోయి దేశం వీడిన షేక్ హసీనా ఇండియాలో ఆశ్రయం పొందుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో షేక్ హసీనాతో పాటు అప్పటి నేతలు, సలహాదారులు , సైనికాధికారుల పై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం అనేక కేసులు నమోదు చేసింది. ఢాకా కేంద్రంగా ఉన్న అంతర్జాతీయ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇప్పటికే షేక్ హసీనాకు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. స్వదేశానికి రప్పించేందుకు మహ్మద్ యూనస్ నేతృత్వం లోని తాత్కాలిక ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.



# పరశురామవతారంలో దర్శనమిచ్చిన జగన్నాథ స్వామి

**అనకాపల్లి పెన్ సత్తా జులై 02:**

గవరపాలెం అగ్గిమర్రి చెట్టు వద్ద కొలువైన సుభద్ర, బలభద్ర సమేత జగన్నాథ్ స్వామివారి రథయాత్ర మహోత్సవ భాగంగా గూడ్స్ రోడ్ వద్ద ఉన్న ఇంద్రజ్యూమ్మ హాలు వద్ద కొలువైన సుభద్ర, బరభద్ర జగన్నాథ స్వామి బుధవారం భక్తులకు పరశు రామవతారం దర్శనమిచ్చారు. ఆలయ మండపంలో సంకీర్తనలు కోలాటం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ కార్య నిర్వహణ అధికారి బి మురళీ, ఆలయ కమిటీ ధర్మకర్తలు బుద్ధ ఆదిలక్ష్మి, యల్లబిల్లి ధనలక్ష్మి, కాంద్రేగుల మహాలక్ష్మి, పేకేటి తులసి, భుగాతా కోటేశ్వర రావు, యండపల్లి చంద్రశేఖర్, మంగళపల్లి వివి సుబ్రహ్మణ్యం, బోడ్డేడ వెంకట చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర జైళ్ల శాఖ డీజీపీ అంజనీ కుమార్ కిస్వాగతం పలికిన ఎస్పీ

### అనకాపల్లి సబ్ జైలును తనిఖీ చేసిన అంజనీ కుమార్.

అనకాపల్లి పెన్ సత్తా జూన్ 02:



రాష్ట్ర జైళ్ల శాఖ డీజీపీ అంజనీ కుమార్ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆయనను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందజేసి స్వాగతం తెలిపారు. బుధవారం డీజీపీ అంజనీ కుమార్ నేతృత్వంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఇతర అధికారులు, జైలు అధికారులతో కలిసి సబ్ జైలును పరిశీలించారు. జైలులో పరిస్థితులు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జైలు పరిపాలనలో పారదర్శకత, శుభ్రత, సౌకర్యాలు మెరుగుపరిచే విధంగా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కోస్టల్ ఆంధ్ర జైళ్ళ శాఖ డిఐజీ ఎం.ఆర్.రవికిరణ్ రెడ్డి, ఇతర అధికారులు ఎన్.వేణుగోపాల్ రెడ్డి, డి.రాజు, అనకాపల్లి సబ్ జైలు సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ ఎం.శ్రావణి, ఇన్స్పెక్టర్లు విజయ కుమార్, వెంకట నారాయణ, స్వామి నాయుడు, ఇతర పోలీస్ అధికారులు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రత్నాకర్

అనకాపల్లి, పెన్ సత్తా, జులై 02:



తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్. బుధవారం గవరపాలెం దాడి వారి వీధి, కర్రి పెద్దయ్య వీధి, కర్రీ పైడి వీధి, రచ్చరాల, విజ్ఞాన సమితి వీధులలో ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను రత్నాకర్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వం యొక్క పాలనపట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం, ఎన్టీఆర్ పెన్షన్ భరోసా, ఏడాదికి మూడు సిలిండర్లు వంటి పథకాలన్నీ అందుతున్నాయని తెలియజేశారు. ఇటువంటి పాలనకే తాము ఎల్లప్పుడూ ఓటు వేస్తామని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కర్రీ చిన్న అప్పల నాయుడు, కళ్ల రాజు, మల్లేటి నాగేశ్వరరావు, సూరిశెట్టి బాల, కండేగుల చంద్ర దేవ్, నోముల లక్ష్మణ్, కోటిపల్లి శ్రీను, మళ్ళ ప్రకాష్, సూరిశెట్టి చిన్న బలం, పెంటకోట కృష్ణ, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారి దేవస్థానం నూతన ఈ ఓ గా సుధారాణి

అనకాపల్లి పెన్ సత్తా జులై 02:

ఉత్తరాంధ్ర ఇలవేల్పు, గవరపాలెంలో వెలసిన నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో నూతన ఆలయ ఇంచార్జ్ ఈవోగా కేవీఎల్ సుధారాణి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఆమెను ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులు ఆశీర్వాదం చేశారు. ప్రస్తుతం ఆమె దేవాలయ ధర్మాదాయ శాఖ అనకాపల్లి జిల్లా సహా కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె ఆలయ ఇంచార్జ్ ఈవోగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఆమెకు పాలకవర్గ సభ్యులు శు భాకాంక్షలు తెలియజేశారు.



# కాశ్మీర్ పై పాకిస్తాన్ మళ్లీ అదే పాత రాగం..

### యు ఎన్ ఎస్ సి అధ్యక్ష హెూదాలో పాకిస్థాన్.

పాకిస్తాన్ :

పాకిస్థాన్ జనవరి 2025 లో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి(యు ఎన్ ఎస్ సి)కి తాత్కాలిక సభ్యుడిగా ఎన్నికైంది. ఇప్పుడు రొటేషన్ ప్రకారం మంగళవారం యు ఎన్ ఎస్ సి అధ్యక్ష బాధ్యతలను స్వీకరించింది. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి లోని 5 శాశ్వత సభ్య దేశాలు(అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్), 10 తాత్కాలిక సభ్య దేశాలు అంటే మండలి లోని 15 సభ్య దేశాల మధ్య దీని అధ్యక్ష పదవి అక్షర క్రమంలో తిరుగుతూ ఉంటుంది. ప్రతి సభ్య దేశానికి ఒక నెల పాటు అధ్యక్ష పదవి ఉంటుంది. జులై నెల అధ్యక్ష పదవి పాకిస్థాన్‌కు లభించింది. అధ్యక్ష పదవి లభించగానే పాకిస్థాన్ భారత్‌కు వ్యతిరేకంగా కమర్షియల్ ఎజెండాను ప్రారంభించింది. మరోసారి అదే పాత కాశ్మీర్ రాగాన్ని ఎత్తుకుంది. దీనిని భారత్ ఎల్లప్పుడూ ద్వైపాక్షిక సమస్య అని చెబుతూ వస్తోంది. ఐక్యరాజ్య సమితిలో పాకిస్థాన్ రాయబారి అసీమ్ ఇఫ్తిఖార్ అహ్మద్ మాట్లాడుతూ కాశ్మీర్ సమస్య పరిష్కారం కోసం ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాకిస్థానీ రాయబారి ద్వైపాక్షిక అంశాన్ని అంతర్జాతీకరించడానికి ప్రయత్నిస్తూ కాశ్మీర్ వివాదాస్పద సమస్య భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు కారణమని అన్నారు. ఐక్యరాజ్య సమితి న్యూయార్క్ ప్రధాన కార్యాలయంలో పాకిస్థానీ రాయబారి మాట్లాడుతూ ప్రపంచం ఇప్పుడు ఈ సమస్య పై పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాశ్మీర్ సమస్య గురించి మాట్లాడటానికి ఇదే సరైన సమయం, ఇది కేవలం పాకిస్థాన్ బాధ్యత మాత్రమే కాదు, మేము ఇక్కడ రెండేళ్ల పాటు తాత్కాలిక సభ్యులం, ఈ సమస్య భద్రతా మండలికి, ముఖ్యంగా మండలి శాశ్వత సభ్యులకు కూడా సంబంధించినదని నేను నమ్ముతున్నామన్నారు. ఈ సమస్యను ఐక్యరాజ్యసమితి నిబంధనల ప్రకారం పరిష్కరించడానికి వారు చర్యలు తీసుకోవాలి, ఇదే ఒకే ఒక్క మార్గం అని పాకిస్థానీ రాయబారీ పేర్కొన్నారు. సిమ్లా ఒప్పందం రద్దు, కాశ్మీర్ గురించి పాకిస్థాన్ ప్రతి చోట విమర్శలు ప్రారంభించింది. ఏప్రిల్ 22 న పహల్గామ్‌లో పాకిస్థాన్ మద్దతుతో జరిగిన దాడిలో 26 మంది మరణించారు. దీనికి ప్రతీకారంగా



భారత్ పాకిస్థాన్‌తో సింధు జల ఒప్పందాన్ని నిలిపివేసింది. పాకిస్థాన్,పీవోకేలో ఉన్న ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ఆపరేషన్ సింధూర్ ప్రారంభించింది. భారత్ తో జరిగిన పోరాటంలో ఘోరంగా దెబ్బతిన్న పాకిస్థాన్ ఆగ్రహంతో భారత్ తో సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేసింది. ఈ సిమ్లా ఒప్పందం ప్రకారం రెండు దేశాలు తమ పరస్పర సమస్యలను ద్వైపాక్షిక పద్ధతిలో పరిష్కరించు కోవాలని నిర్ణయించబడింది. అయితే గతంలో పాకిస్థాన్ ఒప్పందంలో ఉన్న సమయంలో కూడా కాశ్మీర్ సమస్యను అనేకసార్లు ప్రపంచ వేదికల పై లేవనెత్తింది. సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేసిన తర్వాత ద్వైపాక్షిక సమస్యలను అంతర్జాతీయ వేదికల పై లేవనెత్తడానికి పాకిస్థాన్‌కు ఇప్పుడు పూర్తి స్వేచ్ఛ లభించింది. అయితే, ఐక్యరాజ్య సమితి బలహీనమైన స్థితిని బట్టి చూస్తే, ఈ సమస్యను అంతర్జాతీయీకరించడంలో పాకిస్థాన్ పెద్దగా విజయం సాధించగలదని అనిపించడం లేదు. పైగా ప్రపంచం లోని రెండు అగ్రశక్తులు అమెరికా, రష్యా దేశాలు భారత్‌కు సన్నిహిత దేశాలు కావడం గమనార్హం. ఇవి ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యులు కూడా. కాశ్మీర్ సమస్య తమ అంతర్గత విషయమని, కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, దాని గురించి చర్చించాల్సిన అవసరం లేదని భారత్ ఎల్లప్పుడూ చెబుతూ వస్తోంది. పాకిస్థాన్ తో చర్చలంటూ జరిగితే అది పాక్ అక్రమంగా ఆక్రమించిన కాశ్మీర్‌ను భారత్‌కు తిరిగి ఇవ్వడం పైనే జరుగుతుందని ఇండియా స్పష్టంగా చెబుతోంది. ఈ క్రమంలో భారత్‌కు వ్యతిరేకంగా తన లక్ష్యాన్ని పాకిస్థాన్ సాధించగలదని అనిపించడం లేదు.

# పోలం పిలుస్తోంది కార్యక్రమంలో రంగాచారి

అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 02:

తుమ్మపాల గ్రామంలో రైతు శ్రేయస్సు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పోలం పిలుస్టోంది కార్యక్రమంలో భాగంగా పంటపొలాల సందర్శన చేపట్టబడింది. బుధవారం ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. రంగాచారి మాట్లాడుతూ ఖరీఫ్ ఆరంభం అవుతుంది కావున రైతులందరూ వ్యవసాయ యాజమాన్యపద్ధతులు పాటించాలని, అదే విధంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న రాయితీలు పథకాల గురించి తెలియజేశారు. సేంద్రియ వ్యవసాయం ప్రోత్సహించే చర్యలు, పొలం మడులు పరిశీలన, విత్తనాల నాణ్యత, యాంత్రిక పద్ధతుల పై అవగాహన కల్పించారు. పిల్లి పెసర, జనుము, జీలుగ వంటి పచ్చిరొట్ట పంటలు వెయ్యాలని తెలియజేశారు. అదేవిధంగా పొలం పిలుస్టోంది కార్యక్రమంలో భాగముగా వరి నారుమడులు వేసే ముందు వరి విత్తనాలను సుడోమోనోసతో విత్తన శుద్ధి చేయాలని, ఈ విత్తన శుద్ధి చేయడం వల్ల తెగుళ్లు వ్యాపించడం తగ్గుతుందని, అదే విధంగా వరి పంటకి ఆశించే పురుగులు తెగుళ్లు వాటి యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు పొందాలని, ప్రభుత్వం అందిస్తున్న వనరులను సమర్ధవంతంగా ఉపయోగించు కోవాలని సూచించారు. అనంతరం వ్యవసాయ పరిశోధన స్థానం(ఆర్.ఏ.ఆర్.ఎస్) అనకాపల్లి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ దాడి ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ వరి పంట పండించే రైతులు ప్రతి ఒక్కరు కూడా యూరియా తగ్గించి, పొటాషి వంటి ఎరువులును వాడాలని, జీవన ఎరువులు కూడా వాడడం వలన భూమి సారవంతం పెరుగుతుందని, వరి పంట వేసే ప్రతి రైతు యాజమాన్య పద్ధతులు పాటించాలని, యాంత్రికరణ ఉపయోగించి వరి ఎదజల్లే( సీడ్ డ్రిల్లర్ ) పద్ధతులను రైతుల పాటించాలని, దీనివలన రైతులకు కూలి ఖర్చు, వరి విత్తనాల ఆదా చేయవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ (ఎటిఎం) పి. రామకృష్ణ, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ, సురేష్ గ్రామ వ్యవసాయ సహాయకులు లలిత, స్కూల్ చైర్మన్ బలరాం, రైతు నాయకులు పి. విశ్వేశ్వర రావు, పీల తాత నాయుడు, పేలా బుజ్జి, ప్రజాప్రతినిధులు, గ్రామాల కూటమి నాయుకులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో బాబ్జి



పరవాడ పెన్ సత్తా జులై 02:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ ఇన్చార్జి గండి బాబ్జీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బుధవారం పరవాడ గ్రామంలో ఇంటింటా తిరిగి ప్రజలకు అన్ని పథకాల గురించి వివరించడం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గురించి వారిని అడిగి తెలుసుకోవడం, వాటిని మరింత విస్తృతంగా అమలు చేసేందుకు ప్రజలందరికీ పరిపాలన ఎలా ఉంది అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికీ ఇటు సంక్షేమ పథకాలను, అభివృద్ధి ఫలాలను సమానంగా అందించేందుకు చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యా శాఖా, మౌలిక సదుపాయలు మంత్రి నారా లోకేష్ రాష్ట్రం కోసం, ప్రజల మంచికోసం ఆలోచిస్తున్నారు అని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కోరాడ రాజబాబు( పెందుర్తి నియోజకవర్గం పరిశీలికులు ), గండి వంశీ, పయిల సన్యాసిరావు మాస్టారు, పయిల జగన్నాథరావు(మాజీ జడ్పీటీసీ), మాసవరపు అప్పలనాయుడు(మాజీ ఎంపీపీ) వియ్యపు చిన్నా (మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు), కన్నూరు వెంకట రమణ, కూంద్రపు శ్రీరామమూర్తి, ఇందల కొండలరావు, గొర్లి శ్రీనివాస్, మచ్చా శివ, పయిల చిన అక్కునాయుడు, పయిల వరలక్ష్మి, పయిల రామచంద్ర రావు, వర్రి చంద్ర శేఖర్, పయిల బుజ్జి, గొర్లి శ్రీను, గండి లక్ష్మి, ఇందల లావణ్య, పయిల కృష్ణ, గండి మహేష్, కోన కృష్ణ, ద్వారపూడి సంతోష్, ఆచంట రాజు, మొల్లి బాలాజీ, అనకాపల్లి గోవింద్, పోతల మాధవరావు, గుదే శైలజ, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

# ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రతకు

## 16 కొత్త మోటారు సైకిళ్లు కేటాయింపు

**అనకాపల్లి, పెన్ సత్తా, జూలై 02:**
రహదారి భద్రతను మెరుగుపరిచే ఉద్దేశంతో, అనకాపల్లి జిల్లాకు రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుంచి కొత్తగా 16 మోటారు సైకిళ్లు కేటాయించబడ్డాయి. ఇవి ఇప్పటికే జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. బుధవారం అనకాపల్లి టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రోడ్డు పై జెండా ఊపి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఈ మోటారు సైకిళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ రహదారి భద్రత, ట్రాఫిక్ నియంత్రణలో సమర్ధవంతంగా స్పందించేందుకు ఈ మోటారు సైకిళ్లను జిల్లా లోని వివిధ పోలీస్ స్టేషన్ లలో వినియోగిస్తామన్నారు. కేటాయించిన వాటిలో 15 టీవీఎస్ అపాచీ, 1 రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకిల్ ఉన్నాయి. ప్రతి మోటారు సైకిల్ సైరన్, బ్లింకర్లు, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, క్రౌడ్ కంట్రోల్ టెక్నాలజీతో ప్రత్యేకంగా రూపొందించబడిందన్నారు. ట్రాఫిక్ అవాంతరాలు ఏర్పడే ప్రాంతాలు, రోడ్డు ప్రమాదాలు జరిగే సంఘటనలకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వీటిని ఉపయోగించి తక్షణమే చేరుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఫోర్-వీలర్లు వెళ్లలేని మారుమూల ప్రాంతాలకు కూడా పోలీసులు సత్వరంగా చేరుకునేలా ఈ మోటారు సైకిళు ఉపయోగపడతాయని చెప్పారు. ప్రధాన రహదారులు, ట్రాఫిక్ హబ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా పాల్గొని రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

ఈ కార్యక్రమంలోజిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఈ.శ్రీనివాసులు, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ, ఎస్.బి. ఇన్స్పెక్టర్ బాల సూర్యరావు, అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంజీవరావు, అనకాపల్లి రూరల్ ఎస్సై రవికుమార్, ట్రాఫిక్ ఎస్సైలు శేఖరం, సత్యనారాయణ, అర్జునరావు, ఆర్ఎస్ఐ ఆదినారాయణ తదితర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్టు

### అర్బన్ సీఐ రమేష్

**చిలకలూరుపేట పెన్ సత్తా జులై 02:**
పట్టణంలో, చుట్టుపక్కల ప్రాంతాలలో జరిగిన ద్విచక్ర వాహనాల దొంగతనాలకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు అర్బన్ సీఐ రమేష్ తెలిపారు. బుధవారం నాడుఅర్బన్ సీఐ రమేష్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలు తెలియజేసారు. సిబ్బంది రోజువారీ దినచర్యల్లోవాహనాలు తనిఖీ చేస్తుండగా, ముగ్గురు వ్యక్తులు ఒక స్కూటీ పై అనుమానాస్పదంగా వెళ్తూ కనిపించారు. పోలీసులు వారిని పట్టుకుని విచారించగా, వారి పేర్లు పోలాస్ ఉదయకిరణ్ (పురుషోత్తంపట్నం), కొడవతు జశ్వంత్ నాయక్, కొడవతు బాలస్వామి నాయక్ (వీరిద్దరూ చిలకలూరుపేట టౌన్, సుగాలి కాలనీకి చెందినవారు) అని తెలిసింది. వీరు ముగ్గురు చెడు అలవాట్లకు బానిసలై, మద్యం, గంజాయి తాగడం వంటి వ్యసనాలకు డబ్బుల కోసం ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్నారని విచారణలో వెల్లడైంది. చిలకలూరుపేట టౌన్, వెలకాని, తెనాలి ప్రాంతాల్లో సుమారు 11 ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు వారు ఒప్పుకున్నారు. అందులో చిలకలూరు పేటకు చెందిన 6 స్కూటీలు, ఒక బుల్లెట్, ఒక ఎన్ఎస్ బైక్, ఒక ఎంటీ బైక్ ఉన్నాయి. తెనాలికి చెందిన ఒక స్కూటీ, వెలకానికి చెందిన ఒక బుల్లెట్ ను కూడా దొంగిలించారు.

నరసరావు పేట రోడ్డు లోని దబ్బలగూడెం దగ్గర ఒక ముళ్ళపొదల ప్రదేశంలో దాచి, అవసరమైనప్పుడు ఒక్కొక్కటిగా అమ్ముతున్నారని పోలీసులు తెలిపారు. పోలీసులు ఈ 11 బైకులను రికవరీ చేశారు. చివరగా, చిలకలూరి పేట అర్బన్ సిఐ రమేష్ ప్రజలకు ఒక విజ్ఞప్తి చేశారు. నేరాలు జరగకుండా నివారించడానికి, దొంగతనాలను గుర్తించడానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని, కాబట్టి ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పట్టణంలో ఇప్పటికే దాదాపు 800 సీసీ కెమెరాలు ఉన్నాయని, ప్రజల సహకారంతో మరింత మంది పెట్టుకుంటే నేరాలను నియంత్రించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై చెన్నకేశవులు, ఎస్సై రహమతుల్లా, ఎస్సై హాజరత్తయ్య, పలువురు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం ఎంపీ పుట్టా

### ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతున్న కూటమి ప్రభుత్వం.

**ఏలూరు,పెన్ సత్తా, జులై 02:**
పరిపాలన దక్షుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు ఎం.ఆర్.సి కాలనీలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య నేతృత్వంలో చేపట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రారంభించారు. ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మున్సిపల్ కార్పొరేషన్ చైర్ పర్సన్ షేక్ నూర్జహాన్, డిఏలూరు అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది బోయిన పెద్దిబోయిన శివప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ జోన్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం అధికారం %ఇ%లోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. ఇంటింటి పర్యటనలో భాగంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేలు చొప్పున మంజూరు చేసి ప్రభుత్వం తల్లుల ఖాతాల్లో జమ చేసిందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులు, కుష్టు రోగులకు రూ.6 వేలు, కిడ్నీ, కాలేయం, తలసీమియా బాధితులకు రూ.10 వేలు, పూర్తి వైకల్యం ఉన్న వారికి రూ.15 వేలు చొప్పున ప్రతి నెలా తమ ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఎంపీ పేర్కొన్నారు. దీపం పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను ప్రభుత్వం వేగవంతం చేసిందని ఎంపీ తెలిపారు.



# సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వందే పీలా

**అనకాపల్లి పెన్ సత్తా జులై 02:**
మండలం లోని కాపుశెట్టివాని పాలెం, అనకాపల్లి పట్టణం, జీవీఎంసీ 80 వ వార్డులో కర్రివారి వీదులలో సువరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం ఆర్ధికంగా ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లదే అని,సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించిన పీలా గోవింద సత్యనారాయణ. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పెద్దఎత్తున టీడీపీ శ్రేణులు, బూత్ యూనిట్ క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన నితిన్ కి 30 వేల రూపాయల ఆర్థిక సహాయం



**అనకాపల్లి పెన్ సత్తా జులై 02:**
జిల్లా కసింకోట మండలం తాళ్లపాలెం గ్రామానికి చెందిన మేరపు రెడ్డి నితిన్ కుమార్ (20) కు హైదరాబాదులో రోడ్డు ప్రమాదం జరగింది. ఆ ప్రమాదంలో తన యొక్క కుడికాలు పూర్తిగా నుజ్జు అయిపోవడంతో కాలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడినప్పటికీ డాక్టర్లు చొరవతో రిస్క్ చేసి తన కాలికి ఆపరేషన్ చేయడం జరిగింది. ఈ విధంగా మంచానికి పరిమితమైన నితిన్ కుమార్ అండగా నిలవలసిన వాళ్ళ నాన్న మేరపు రెడ్డి నాగేశ్వర రావుకు కూడా ఇటీవల కాలంలో తాళ్లపాలెం కూడలి వద్ద బైక్ ప్రమాదం జరిగి తను కూడా మంచానికి పరిమితం అయ్యారు. ఏకకాలంలో తండ్రీ కొడుకులు ఇద్దరు కూడా మంచానికే పరిమితం అవడంతో తీవ్ర మైనటువంటి నిరుపేదరికంతో సాయానికి పది రూపాయలు సేవా సంస్థ సభ్యులు చింబోతు సాయి కుమార్ ని వీరు ఆశ్రయించారు. సంస్థ సభ్యులందరూ ఆ కుటుంబ ఆ కుటుంబ కష్టాన్ని చూసి చలించి వారికి చేదోడువా దోడుగా ఉండాలని ఆలోచనతో సంస్థ అధ్యక్షులు లాలం ఏసు బాబు ఆధ్వర్యంలో సంస్థ సభ్యులు షేక్ దరియా ఖాన్, సారధి, రేణుక, హారిక అందరి సమక్షంలో మేరపు రెడ్డి నితిన్ కుమార్ తల్లికి 30 వేల రూపాయలను అందజేయడం జరిగింది.

# సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ




**పరవాడ పెన్ సత్తా జులై 02:**
గ్రామంలో సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలిక సదుపాయాల కల్పన, పనులు, వ్యవసాయ ఉత్పత్తి నిల్వ కేంద్రాల నిర్మాణం, స్వయం సహాయక కేంద్రాల నిర్మాణం, చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాల నిర్మాణం, సిమెంట్ రోడ్లు వీటి రోడ్లు మరిన్ని అంశాల పై చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పయిల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ బండారు రామారావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వార్డ్ మెంబెర్లు పయిల అప్పలనాయుడు సత్యవేణి, పయిల హరీష్, పంచాయతీ సెక్రెటరీ మురళి పట్నాయక్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్ట పరిహారం పంపిణీ

నరసరావుపేట పెన్ సత్తా: చెట్టినాడ్, భవ్య సిమెంట్ కంపెనీల వల్ల కలిగిన పంట నష్టం, ఇళ్ల నష్టాలకు గాను పరిహారం పంపిణీ, భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు ఉద్యోగ కల్పనకు సంబంధించి దాచేపల్లి మండలం, పెదగార్లపాడు గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ఫ్యాక్టరీలు ఉన్న పల్నాడు జిల్లా, దాచేపల్లి మండలం లోని పెదగార్లపాడు, తక్కెళ్ళపాడు కేసానుపల్లి, తంగెడ గ్రామాలకి సంబంధించి బాధితులకు ఒక కోటీ 22 లక్షల 62 వేల 850 రూపాయల పరిహారాన్ని, 50 మందికి ఉద్యోగ నియామక పత్రాలను ఫ్యాక్టరీల తరుపున అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత, ఎఫ్ సి ఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, డిఆర్ఓ మురళి, ఆర్డీవో మురళి, ఇతర అధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## జగన్మోహన్ రెడ్డిని సత్కరించిన పుల్లేటి వెంకటేష్

**చోడవరం పెన్ సత్తా జూలై2:**
మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్



జగన్మోహన్ రెడ్డిని చోడవరం నకు చెందిన అనకాపల్లి జిల్లా వైసీపీ యూత్ ప్రెసిడెంట్ పుల్లేటి వెంకటేష్ సత్కరించి ఆయన సేవలు కొనియాడారు. వైసిపి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర యువజన సంఘాల సమావేశంలో జగన్ మోహన్ రెడ్డికి పుల్లేటి వెంకటేష్ శాలువా వేసి బుకే అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులు, వైసీపీ చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ గుడివాడ అమర్నాథ్, మాజీ ప్రభుత్వ విప్, వైసిపి అనకాపల్లి జిల్లా పరిశీలకులు కరణం ధర్మశ్రీ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, వైసిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేపట్టే పనులు ప్రజలకు తెలపాలి.... ఎమ్మెల్యే



**చోడవరం పెన్ సత్తా జూలై2:**
ప్రజల కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న పనులను పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలని చోడవరం ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు అన్నారు. బుధవారం స్థానిక శ్రీలక్ష్మమ్మ తల్లి గుడి వద్ద ఉన్న శ్రీసీతారామ కళ్యాణ మండపంలో చోడవరం మండల నాయకులు, బూత్ కన్వీనర్లు, ఇన్చార్జీలతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం ఎన్నికల పరిశీలకలు వేగి పరమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మాట్లాడుతూ.... ప్రతి కార్యకర్త టిడిపి యాప్ డౌన్లోడ్ చేసుకుని అన్ని గ్రామాల్లో ప్రతిరోజు 15 నుండి 20 ఇళ్లు తిరిగి ఆ ఇంటి వారికి ప్రభుత్వం చేపడుతున్న పనులను వివరించాలని అలాగే ఒకటి రెండు ఫోటోలు తీసుకొని యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. పార్టీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని, పార్టీ అధిష్టానం ఆదేశించిన పనులను తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి క్యాడర్ భారీగా పాల్గొన్నారు.

## రేవళ్లులో సుపరిపాలన తొలి అడుగు ప్రారంభం



**చోడవరం పెన్ సత్తా జూలై2:**
స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు మండలంలోని రేవళ్ల గ్రామములో ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. బుధవారం చోడవరం మండలంలోని రేవళ్ల గ్రామంలో ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజతోపాటు పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లునాయుడు, జనసేన నాయకులు సిరిపురపు రమేష్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఎర్రంశెట్టి చిన్న, యూత్ నాయకులు సకురు కోటేశ్వరరావు, గర్ల్స్ హైస్కూల్ చైర్మన్ గుమ్మాల సత్య సత్తిబాబు, సీనియర్ నాయకులు దేవరపల్లి వెంకట అప్పారావు, మెంబర్ శ్రీను, పాల సంఘం ప్రెసిడెంట్ ఈర్లె శ్రీను, పప్పు శ్రీను, మాదిరెడ్డి జోగినాయుడు, గొర్లె సుధాకర్, మల్లిబాబు, గండి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీబీ బ్యాంకు అభివృద్ధికి అందరూ సహకరించాలి

**అనకాపల్లి పెన్ సత్తా జులై 02:**
జాతీయ సహకార దినోత్సవం సందర్బంగా డీసీసీబీ బ్యాంకు ఆధ్వర్యంలో వేడుకలు. డీసీసీబీ బ్యాంకు ద్వారా 2.50 కోట్ల రూపాయిల రుణాలను చైర్మన్ కోన తాతారావు తో కలిసి లబ్దిదారులకు అందజేసిన రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ. బుధవారం పట్టణం లోని ఎంపీడీఓ కార్యాలయం నందు జరిగిన జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం డీసీసీబీ బ్యాంకు చైర్మన్ కోన తాతారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్బంగా 2.50కోట్ల రూపాయిల రుణాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ సహకారంతో డీసీఎంఎస్ సంస్థ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం వారిని బ్యాంకు అధికారులు సత్కరించారు. డీసీసీబీ బ్యాంకు అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంకు ఉన్నతాదికారులు పాల్గొన్నారు.



# ఐదు దేశాల్లో మోడీ టూర్...

**న్యూఢిల్లీ, జూలై 2,** భారత ప్రధాని నరేంద్ర మోడీ నేటి నుంచి ఎనిమిది రోజుల పాటు ఐదు దేశాల సుదీర్ఘ పర్యటనకు బయలుదేరనున్నారు. గత దశాబ్ద కాలంలో మోడీ చేస్తున్న అత్యంత సుదీర్ఘమైన విదేశీ పర్యటన ఇది. ఈ పర్యటనలో ఆయన ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాలను సందర్శించనున్నారు. ముఖ్యంగా బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడం ఈ పర్యటనలోని ప్రధాన ఉద్దేశ్యం. గ్లోబల్ సౌత్ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడం, వాణిజ్యం, రక్షణ, శక్తి రంగాల్లో సహకారాన్ని పెంపొందించడంపై ప్రధాని మోడీ దృష్టి సారించనున్నారు. అలాగే, ప్రధానమంత్రి బ్రెజిల్‌లో జరిగే కీలకమైన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలోనూ పాల్గొంటారు.ప్రధాని మోదీ చివరి ఎనిమిది రోజుల పర్యటన జులై 2015లో ఆరు దేశాల పర్యటనకు వెళ్లారు. ఆ సమయంలో ప్రధాని మోడీ రష్యాతోపాటు ఐదు మధ్య ఆసియా దేశాలను సందర్శించారు. ఈ పర్యటన రక్షణ, అరుదైన భూమి ఖనిజాలు, ఉగ్రవాద నిరోధక చర్యలపై సహకారం వంటి అంశాలపై దృష్టి సారిస్తుందని అధికారులు తెలిపారు.మోడీ పర్యటన ఘనాతో ప్రారంభమైంది. మూడు దశాబ్దాల తర్వాత భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే మొదటిసారి.ఘనా అధ్యక్షుడితో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఆర్థికం, ఇంధనం, రక్షణ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడంపై చర్చిస్తారు.

పశ్చిమ ఆఫ్రికా రాష్ట్రాల ఆర్థిక సంఘం, ఆఫ్రికన్ యూనియన్‌తో భారతదేశ సంబంధాలను బలోపేతం చేయడానికి ఈ పర్యటన దోహదపడుతుంది.వ్యాక్సిన్ హబ్‌ను ఏర్పాటు చేయడానికి మద్దతు ఇస్తారు.ఘనా పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తారు.పశ్చిమ ఆఫ్రికాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఘనా ఒకటి. ఘనా ఎగుమతులకు భారతదేశం అతిపెద్ద గమ్యస్థానం. ఘనా నుంచి భారతదేశం చేసే దిగుమతుల్లో బంగారం 70 శాతానికి పైగా ఉంది. జనవరిలో ఘనా అధ్యక్షుడిగా ఎన్నికైన జాన్ మహామా, 2015లో ఇండియా-ఆఫ్రికా ఫోరం సమ్మిట్ కోసం భారతదేశాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే.

జులై 3-4: ట్రినిడాడ్ అండ్ టొబాగో

ఘనా పర్యటన అనంతరం కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగోకు మోడీ బయలుదేరుతారు.1999 తర్వాత భారత ప్రధాని ఈ దేశంలో పర్యటించడం ఇదే ప్రథమం.ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షురాలు క్రిస్టీన్ కార్లా కంగలూ, ప్రధాన మంత్రి కమ్లా పెర్సాద్-బిస్సేసర్‌లతో మోడీ సమావేశమవుతారు.ఈ దేశ పార్లమెంటు ఉమ్మడి సమావేశంలో ప్రధాని మోడీ ప్రసంగించనున్నారు.ఇరు దేశాల మధ్య దీర్ఘకాలిక, చారిత్రక సంబంధాలకు ఈ పర్యటన కొత్త ఊపునిస్తుందని విదేశాంగ శాఖ తెలిపింది. ఆరోగ్యం, డిజిటల్ టెక్నాలజీ, రక్షణ రంగాల్లో సహకారంపై దృష్టి సారిస్తారు.ఘనా నుంచి మోడీ జులై 3 నుంచి రెండు రోజుల పర్యటన కోసం ట్రినిడాడ్, టొబాగోకు వెళతారు. 1999 తర్వాత భారత ప్రధానమంత్రి ఆ దేశానికి చేయడం ఇదే మొదటిసారి.

జులై 4-5: అర్జెంటీనా

కరేబియన్ దేశం నుంచి నేరుగా దక్షిణ అమెరికాలోని అర్జెంటీనాకు ప్రధాని వెళ్తారు.అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీతో విస్తృత స్థాయి చర్చలు జరుపుతారు.రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక



శక్తి, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో ఇండియా-అర్జెంటీనా భాగస్వామ్యాన్ని మరింత మెరుగుపరచడంపై దృష్టి పెడతారు.ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ పేర్కొంది.

జులై 5-8: బ్రెజిల్

అర్జెంటీనా పర్యటన ముగిసిన తర్వాత, జూలై 5 నుంచి 8వ తేదీ వరకు బ్రెజిల్‌లో ప్రధాని మోడీ పర్యటిస్తారు.రియో డి జనీరోలో జరిగే 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. ఇది ప్రధానిగా మోడీ నాలుగో బ్రెజిల్ పర్యటన.సదస్సు సందర్భంగా పలు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది.పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై దృష్టి సారించి, ఉగ్రవాదంపై కఠిన వైఖరిని ఃఖీఎఅూ సదస్సులో వినిపించనున్నారు.డిఫెన్స్, ట్రేడ్, టెక్నాలజీ, ఇంధన సహకారంపై చర్చలు జరుగుతాయి.2026లో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు భారత్ చేపట్టనున్న నేపథ్యంలో, ప్రస్తుత సదస్సు కీలకమైనది.బ్రెజిల్‌లో బ్రిక్స్ నాయకుల శిఖరాగ్ర సమావేశం..అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డ సిల్వా ఆహ్వానం మేరకు మోడీ బ్రెజిల్ పర్యటనలో నాల్గవ, అతి ముఖ్యమైన దశలో భాగంగా పర్యటించనున్నారు. జులై 5 నుంచి 8 వరకు బ్రెజిల్‌లో జరిగే 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి మోడీ హాజరవుతారు. ఆ తర్వాత రాష్ట్ర పర్యటన చేస్తారు. ప్రధానమంత్రిగా మోడీ బ్రెజిల్‌కు ఇది నాల్గవ పర్యటన అవుతుంది. 17వ బ్రిక్స్ నాయకుల శిఖరాగ్ర సమావేశం రియో ??డి జనీరోలో జరుగుతుంది.

జులై 8-9: నమీబియా

ఈ సుదీర్ఘ పర్యటన చివరి దశ నమీబియా.భారత ప్రధాని నమీబియాలో పర్యటించడం ఇది మూడోసారి.

నమీబియా అధ్యక్షుడు నెతుంబో నంది-నదిత్వాతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.నమీబియా పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించనున్నారు.గ్రీన్ ఎనర్జీ, వాటర్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, భారతదేశ యునైటెడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ అమలు వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి.ఈ పర్యటన భారతదేశం తన "గ్లోబల్ సౌత్" దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవడంతోపాటు కీలకమైన ప్రాంతీయ, అంతర్జాతీయ వేదికలపై తన ప్రభావాన్ని విస్తరించడంలో కీలక పాత్ర పోషించనుంది. రక్షణ, వాణిజ్యం, ఇంధన భద్రత, వ్యూహాత్మక ఖనిజాలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు వంటి రంగాల్లో సహకారాన్ని పెంపొందించడంపై ఈ పర్యటన ప్రధానంగా దృష్టి సారించనుంది.

# నకిలీ మద్యం వలన ప్రజలకు అనారోగ్యం

### చోడవరం ఎక్సైజ్ సీఐ పాపునాయుడు

**చోడవరం పెన్ సత్తా జూలై2:**
ప్రజలు తక్కువ ధరకు వస్తుందని నకిలీ మద్యం తాగితే ఆరోగ్యం పాడవుతుందని, ఫంక్షన్లకు తక్కువ ధరకు మద్యం సప్లై చేస్తామని చెబితే నమ్మవద్దని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ కెవి పాపునాయుడు తెలిపారు. మద్యం దుకాణాల్లో సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయని, పెళ్లిళ్ల, ఫంక్షన్లు, పండగలకు తక్కువ ధరకు మద్యం ఇస్తామని చెప్పి నకిలీ మద్యం అమ్ముతారని అటువంటివి తాగడం వలన ప్రజల ఆరోగ్యం పాడవుడమే కాకుండా ప్రమాదకరము కూడా అవుతుందని పేర్కొన్నారు. నకిలీ మద్యాన్ని ఎవరైనా అమ్మితే 9440341999 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.



## రేపు జన్నవరం సబ్ స్టేషన్లో విద్యుత్ కు అంతరాయం

**చోడవరం పెన్ సత్తా జూలై2:**
మండలంలోని జన్నవరం విద్యుత్ సబ్ స్టేషన్ లో ఈనెల 4న శుక్రవారం ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు పనులు చేయించనున్నందున ఆ సమయంలో సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు కరెంటు ఉండదని ఏపీఈపీడీసీఎల్ నర్సీపట్నం డిజి ఎ.అప్పారావు, చోడవరం రూరల్ ఏఈ ఉదయ్ కుమార్ తెలిపారు. ఈ మరామత్తు పనులు వలన శుక్రవారం ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు జన్నవరం, బెన్నవోలు, చాకిపల్లి, రామజోగిపాలెం, కన్నంపాలెం, తిమ్మనపాలెం, జన్నవరం కొత్తూరు గ్రామాలకు కరెంటు ఉండదని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. దేశీయ మార్కెట్‌లో మిశ్రమ ఫలితాల మధ్య మార్కెట్లు ఉదయం ఫ్లాట్‌గా మొదలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,790.72 పాయింట్ల వద్ద మొదలైంది. ఇంట్రాడేలో 83,935.01 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 83,150.77 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. చివరకు 287.60 పాయింట్లు పతనమై.. 83,409.69 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 88.40 పాయింట్లు తగ్గి 25,453.40 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,716 షేర్లు లాభపడగా.. మరో 2,125 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎల్‌అండ్‌టీ భారీగా నష్టపోయాయి. టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతి సుజుకి, ఏషియన్ పెయింట్స్ లాభాల్లో ముగిశాచి. రంగాలవారీగా చూస్తే.. మెటల్ ఇండెక్స్ 1.4 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్స్ ఒకశాతం పెరిగాయి. పీఎస్‌యూ బ్యాంక్, క్యాపిటల్ గూడ్స్, రియాలిటీ, మీడియా, పవర్ 0.4 నుంచి 1.4 శాతం వరకు తగ్గాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒక్కొక్కటి 0.2శాతం వరకు తగ్గాయి.

## పీఎన్‌బీ కస్టమర్లకు ఊరట


**న్యూఢిల్లీ, జూలై 1:** కనీస నగదు నిల్వలు లేని ఖాతాలపై జరిమానా చార్జీలను రద్దు చేస్తున్నట్టు ప్రభుత్వరంగ సంస్థ పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రకటించింది.




మహిళలు, రైతులు, తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వడానికి, బ్యాలెన్స్ నిర్వహణ జరిమానాలపై ఒత్తిడి లేకుండా బ్యాంకింగ్ సేవలను సులభంగా, మరింత సమగ్రంగా పొందేలా చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు బ్యాంక్ ఎండీ, సీఈవో అశోక్ చంద్ర తెలిపారు.

# మళ్లీ భారీగా పెరిగిన బంగారం ధర..

అమెరికా సుంకాలపై ఆందోళనల మధ్య ప్రపంచవ్యాప్తంగా భారీగా అమ్మకాల బంగారం ధరలు పెరిగాయి. బుధవారం రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్‌పై రూ.500 పెరిగి తులానికి రూ.99,170కి చేరుకుంది. వరుసగా రెండురోజుల్లో బంగారం ధర రూ.1,700 పెరిగింది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.450 పెరిగి తులానికి రూ.98,600కి చేరుకుంది. ఇక వెండి ధరలు కిలోకు రూ.1,04,800 పలుకుతున్నది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ధ్రువీకరించింది. నువామా ప్రొఫెషనల్ క్లయింట్స్ గ్రూప్, ఎఫ్ఎక్స్ అండ్ కమోడిటీ హెడ్ అభిలాష్ కోయిక్రా మాట్లాడుతూ.. జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో బంగారం ధరలు సానుకూలంగా మొదలయ్యాయన్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ తర్వాత భౌగోళిక రాజకీయ రిస్క్ ప్రీమియం తగ్గడం వల్ల జూన్ నెలలో ఇటీవల గరిష్ట స్థాయికి పడిపోయిందన్నారు. చైనా, టర్కీ నేతృత్వంలో జూన్‌లో కేంద్ర బ్యాంకులు 50 టన్నులకుపైగా బంగారాన్ని కొనుగోలు చేశాయని తెలిపారు. అదే సమయంలో యూరప్‌లో వాణిజ్య ఉద్రిక్తతల మధ్య బంగారం ఈటీఎఫ్‌లలో కొత్త పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలపై ఆందోళన మధ్య డిమాండ్ కారణంగా బంగారం పెరిగిందని ధర పెరిగిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు సౌమిల్ గాంధీ చెప్పారు. ఇది బంగారం ధరలకు మరింత మద్దతు ఇచ్చిందన్నారు. ప్రపంచ



మార్కెట్లలో స్పాట్ బంగారం ఔన్సుకు స్వల్పంగా 3,342.44 పెరిగింది. పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల మధ్య బంగారం స్థిరంగా ఉందని కోటక్ సెక్యూరిటీస్‌లోని కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనత్ చైన్వాలా అన్నారు. అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా ప్రకారం.. పెట్టుబడిదారులు యూఎస్ లేబర్ డేటా కోసం నిరీక్షిస్తున్నారని.. ఏడీపీ ఉపాధి నివేదిక నేడు విడుదల కానున్నది. వ్యవసాయేతర జీతాలు, నిరుద్యోగ రేటు డేటా గురువారం విడుదల కాబోతున్నది. ఈ డేటాతో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ చర్యలను సూచించనున్నాయి.

# కొత్తగా 30 ఏఐ టూల్స్ లాంచ్ చేసిన గూగుల్..

### టీచర్లు, ఉపాధ్యాయుల కోసమే..!

అమెరికాలో జరిగిన ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ టెక్నాలజీ ఇన్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్ గూగుల్ విద్యా రంగానికి సంబంధించి పెద్ద మొత్తంలో కొత్త ఏఐ టూల్స్‌ని లాంచ్ చేసింది. జెమినీ ఇన్ క్లాస్ రూమ్ పేరుతో కొత్త సిరీస్‌ను పరిచయం చేసింది. ఇందులో 30కిపైగా కొత్త ఏఐ టూల్స్‌ని ఉపాధ్యాయుల కోసం రూపొందించింది. అంతే కాకుండా విద్యార్థుల కోసం జెమిని ఫర్ స్టూడెంట్స్ యాప్‌ను గూగుల్ విడుదల చేసింది. గూగుల్ బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొన్న ప్రకారం.. ఈ ఏఐ టూల్స్ అన్నీ గూగుల్ వర్క్‌స్పేస్ ఫర్ ఎడ్యుకేషన్ యూజర్లకు పూర్తిగా ఉచితంగానే అందుబాటులో ఉంటాయి. గత ఏడాది గూగుల్ క్లాస్ రూమ్‌కి జెమినీ ఫీచర్స్‌ను చేర్చిన తర్వాత ఈ భారీ అప్‌డేట్‌ను ప్రకటించింది. ఈ టూల్స్ ద్వారా ఉపాధ్యాయులు ఏఐ సహాయంతో పాఠ్య ప్రణాళికలు తయారు చేసుకోవచ్చు. ఆటోమేటిక్ క్విజ్స్, ప్రజెంటేషన్స్, వర్క్‌షీట్స్‌ను తయారు చేసుకోవచ్చు. ప్రాజెక్టు ఐడియాలకు బ్రెయిన్ స్టామింగ్ టూల్స్‌ని ఉపయోగించుకునే అవకాశం ఉండడంతో పాటు చదువును ఆటలుగా మార్చే సౌలభ్యం కల్పించింది. నోట్‌బుక్ ఎల్‌ఎం సహాయంతో ఉపాధ్యాయులు స్టడీ గైడ్స్, ఆడియో ఓవర్ వ్యూలను తయారు చేయగలుగుతారు. జెమినీ ద్వారా ఉపాధ్యాయులు ఏఐ నిపుణులను రూపొందించగలుగుతారు. ఇవి విద్యార్థులకు అదనపు సహాయం అందిస్తాయి. ఉపాధ్యాయులు ఇప్పుడు విద్యార్థుల పురోగతిని మెరుగ్గా ట్రాక్ చేయగలుగుతారు. తొలిసారి సారిగా ఈ ఫీచర్ అమెరికా కే-




12, స్టేట్ లర్నింగ్ స్టాండర్డ్స్ అందించనున్నది. అనంతరం ఇతర దేశాల ప్రమాణాలను కూడా ఇందులో చేర్చనున్నారు. విద్యా సంస్థలు తమ సొంత లర్నింగ్ స్టాండర్డ్స్‌ను కూడా గూగుల్ క్లాస్ రూమ్ క్లాస్‌మేట్ ద్వారా పబ్లిష్ చేయొచ్చు. విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన ఈ యాప్ చదువును మరింత సులభతరం చేయడం కోసం రూపొందించింది. ఇందులో 'జెమినీ కాన్వాస్' అనే ఫీచర్ ద్వారా విద్యార్థులు ఏవైనా విషయాలపై వ్యక్తిగత క్విజ్స్ సృష్టించొచ్చు. ఇంటరాక్టివ్ డయాగ్రామ్స్, విజువల్స్ సహాయంతో క్లిష్టమైన అంశాలను సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది. పిల్లల భద్రత, గోప్యతకు ప్రాధాన్యం ఇచ్చినట్లు గూగుల్ పేర్కొంది. పిల్లల చాట్స్ ఆధారంగా ఏఐ మోడల్‌ను ట్రెయిన్ చేయదని స్పష్టం చేసింది. అలాగే, చైల్డ్ సేఫ్టీ నిపుణుల సూచనలతో దీన్ని రూపొందించామని చెప్పింది.

# భోజనం చేశాక 2 యాలకులను నమిలి తినండి..




యాలకులను మనం ఎంతో పూర్వ కాలం నుంచే మన వంటి ఇంటి మసాలా దినుసుగా ఉపయోగిస్తున్నాం. మసాలా వంటకాలు చేస్తే కచ్చితంగా యాలకులను వాడుతారు. ముఖ్యంగా నాన్ వెజ్ వంటల్లో అయితే యాలకులు కచ్చితంగా ఉండాల్సిందే. యాలకులను వేస్తే కూరలకు చక్కని రుచి, వాసన వస్తాయి. యాలకులను కేవలం మసాలా వంటకాలు మాత్రమే కాకుండా స్వీట్ల తయారీలో కూడా ఉపయోగిస్తుంటారు. యాలకులతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలతోపాటు అనేక ఔషధ గుణాలు కూడా యాలకుల్లో ఉంటాయని, యాలకులను రోజూ తింటుంటే అనేక లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు. యాలకులను భోజనం చేసిన తరువాత నోట్లో వేసుకుని నమిలి మింగాలి. భోజనం చేశాక ఒక యాలక్కాయను నమిలి తింటే అనేక లాభాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. యాలకుల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అంటే గ్యాస్, కడుపు ఉబ్బరం సమస్యల నుంచి ఉపశమనం లభించేలా చేస్తుందని అర్థం. యాలకులను తినడం వల్ల జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణ క్రియను మెరుగు పరుస్తాయి. యాలకులను తింటుంటే అజీర్తి, గుండెల్లో మంట, కడుపు ఉబ్బరం, కడుపు నొప్పి, పొట్టలో అసౌకర్యం, వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే వీటి ద్వారా వచ్చే నోటి దుర్వాసన కూడా తగ్గిపోతుంది. చాలా మంది భోజనం చేసిన తరువాత నోరు దుర్వాసనగా ఉంటుంది. అలాంటి వారు యాలకులను నములుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తగ్గిపోతుంది. యాలకుల్లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బీపీని నియంత్రించడంలో యాలకులు అద్భుతంగా పనిచేస్తాయి. వీటిల్లో డై యురెటిక్ గుణాలు ఉంటాయి. ఇవి రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. రోజూ యాలకులను తినడం వల్ల హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. యాలకుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు సైతం ఉంటాయి. అందువల్ల వీటిని రోజూ తింటుంటే శరీరంలోని నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. యాలకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ సెప్టిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల యాలకులను నమిలి తింటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గిపోతుంది. దంతాలు, చిగుళ్లు, నోరు ఆరోగ్యంగా ఉంటాయి. యాలకుల్లో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. యాలకులను తినడం వల్ల క్యాన్సర్ కణాలు నిర్మూలించడబతాయి. దీంతో పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. షుగర్ ఉన్నవారికి సైతం యాలకులు ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఉండే సమ్మేళనాల వల్ల శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ సమస్య తగ్గుతుంది. ఇలా యాలకులను ఆహారం అనంతరం తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు

## రోజూ పరగడుపునే అల్లం రసాన్ని తాగండి..

అల్లాన్ని మనం ఎంతో పురాతన కాలం నుంచే వంట ఇంటి పదార్థంగా ఉపయోగిస్తున్నాం. దీన్ని పలు రకాల కూరల్లో వేస్తుంటారు. ముఖ్యంగా మసాలా వంటకాలు చేసినప్పుడు అల్లం తప్పనిసరిగా వేస్తారు. దీంతో వంటకాలకు రుచి, వాసన వస్తాయి. అయితే ఆయుర్వేద ప్రకారం అల్లంకు ఎంతగానో ప్రాముఖ్యతను కల్పించారు. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. పలు రకాల ఔషధాల తయారీకి కూడా అల్లాన్ని ఉపయోగిస్తుంటారు. ఈ క్రమంలోనే రోజూ ఉదయం పరగడుపునే 1 టీస్పూన్ అల్లం రసం సేవించాలని వారు సూచిస్తున్నారు. అల్లం రసం తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. అల్లంలో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అల్లం రసం తాగడం వల్ల జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీంతో జీర్ణ శక్తి పెరుగుతుంది. అల్లంలో జింజరాల్స్, షోగోల్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఆహారం సులభంగా కదిలేలా చేస్తాయి. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అలాగే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణశక్తి పెరుగుతుంది. కడుపు ఉబ్బరం, అజీర్తి, గ్యాస్, పొట్టలో అసౌకర్యం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. వికారంగా ఉన్నవారు, వాంతికి వచ్చినట్లు అనిపించే వారు అల్లం రసం సేవించడం వల్ల ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ సమస్యలు వెంటనే తగ్గిపోతాయి. అల్లంలో థర్మోజెనిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల దీన్ని తీసుకుంటే శరీర ఉష్ణోగ్రత కాస్త పెరుగుతుంది. చల్లని వాతావరణంలో ఇది మేలు చేస్తుంది. పైగా మెటబాలిజం కూడా పెరుగుతుంది.

## మోకరిల్లితే ఆరోగ్య పరంగా ఎన్ని లాభాలో తెలుసా?!



దేవుడి ముందు మోకరిల్లడం ఆస్తికులు అప్రయత్నంగా చేసేపనే. భగవంతుణ్ని ప్రార్థించడం, ఆయన ముందు అణకువగా ఉండటం, భక్తిని చాటుకోవడం లాంటివి మోకరిల్లే చేస్తుంటారు. అయితే, దీంతో ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. మోకరిల్లడం మోకాళ్లు, చీలమండలు (యాంకిల్స్), తొడ భాగాల్లో ఫ్లెక్సిబిలిటీ పెంచుతుంది. శరీరాన్ని సరైన భంగిమలో ఉంచడానికి దన్నుగా ఉండే కండరాలను బలోపేతం చేస్తుంది. మోకరిల్లే ప్రక్రియలో పొట్ట కిందిభాగం, కటిభాగంలోని కండరాలుఉపయోగంలోకి వస్తాయి. అలా కాలి కండరాలు బలోపేతం అవుతాయి. శరీరానికి స్థిరత్వం చేకూరుతుంది. మోకరిల్లడం వల్ల ఒక రకమైన విశ్రాంతి దొరుకుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. కాలక్రమంలో మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. కాళ్లు, పాదాలకు రక్త సరఫరా మెరుగుపడటానికి ఇది దోహదపడుతుంది. కాళ్లు, పాదాల్లో వాపు తగ్గడంలో సాయపడుతుంది. తల కిందికి వంచి మోకరిల్లడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. గుండె ఆరోగ్యానికి అండగా ఉంటుంది. మోకాళ్లు, కాళ్లు, వెన్ను దిగువ భాగం సాగదీస్తారు కాబట్టి, విశ్రాంతిగా అనిపిస్తుంది. ఆందోళన తగ్గుతుంది. మోకరిల్లడం, ముందుకు వంగి నమస్కరించడం వల్ల వెన్ను దిగువ భాగంలో నొప్పి నుంచి ఉపశమనం దొరుకుతుంది. కొన్ని రకాలైన మోకరిల్లే భంగిమలు ఆర్థరైటిస్ లాంటి వాటి నుంచి తలెత్తే అసౌకర్యాన్ని తగ్గిస్తాయి. కీళ్ల ఆరోగ్యానికి అండగా నిలుస్తాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి హామీ దొరుకుతుంది. భగవంతుడి ముందు మోకరిల్లడం అహంభావాన్ని తగ్గిస్తుంది. మెదడుకు పదును పెడుతుంది. శరీరాన్ని, ఆత్మను అనుసంధానం చేస్తుంది. అలా ఏకాగ్రతను, ఆధ్యాత్మిక తీవ్రతను పెంచుతుంది.

# వింబుల్డన్‌లోనూ 'పుష్ప' మేనియా

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప' గతేడాది ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాలో 'తగ్గేదేలే' మేనరిజానికి దేశవ్యాప్తంగా ఫుల్ క్రేజ్ ఏర్పడింది. తాజాగా బార్డర్లు దాటి ప్రతిష్ఠాత్మకమైన టెన్నిస్ టోర్నమెంట్ వింబుల్డన్?కు పుష్ప మేనియా పాకింది. పుష్ప లుక్‌తో ఉన్న ప్రముఖ టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్ ఫొటోను? వింబుల్డన్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ షేర్ చేసింది. సెర్బియా టెన్నిస్ స్టార్ జకొవిచ్ 2025 వింబుల్డన్ బరిలో ఉన్నాడు. ఈ టోర్నీలో అతడు బుధవారం తొలి మ్యాచ్‌లో అలెగ్జాండర్ ముల్లార్ (ఫ్రాన్స్)తో తొలి మ్యాచ్ ఆడాడు. ఈ మ్యాచ్ నేపథ్యంలో వింబుల్డన్ తన అఫీషియల్ అకౌంట్‌లో పుష్ప లుక్‌లో ఉన్న జకోవిచ్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. జకోవిచ్ 'తగ్గేదేలే' మేనరిజంలో ఉన్న ఈ పోస్టర్ తెలుగు ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటుంది. అంతేకాకుండా పోస్టర్‌పై 'జకొవిక్' అని తెలుగులో రాసి ఉండడం మరో విశేషం. దీనికి 'తగ్గేదేలే లేదు, ఆగేదే లేదు' అనే క్యాప్షన్ రాసుకొచ్చింది. దీంతో క్రేజీ కామెంట్స్‌తో తెలుగు ఫ్యాన్స్ కామెంట్ బాక్స్ నింపిస్తున్నారు. వింబుల్డన్ అఫీషియల్ పేజ్ ఈ పోస్ట్ షేర్ చేయడంతో 'ఇది మన తెలుగు సినిమా రేంజ్' అంటూ కామెంట్ చేస్తున్నారు. ఏదేమైనా వరల్డ్‌లోనే ప్రముఖ క్రీడా అధికారిక సోషల్ మీడియా పేజ్‌లో తెలుగులో పోస్ట్ షేర్ చేయడం విశేషమే! గతంలోనూ పుష్ప మేనరిజాన్ని సినీ సెలబ్రిటీలు, టీమ్ఇండియా క్రికెటర్లు సైతం మైదానంలో ప్రదర్శించారు. గతంలో రవీంద్ర జడేజా, డేవిడ్ వార్నర్, నితీశ్ కుమార్ రెడ్డి గ్రౌండ్‌లో తమ సంతోషాన్ని 'తగ్గేదేలే' మేనరిజంతో సెలబ్రేట్ చేసుకున్నారు. ఇటీవల ఇంటర్నేషనల్ టీ20 లీగ్‌లో వికెట్ పడగొట్టిన అనంతరం పాకిస్థాన్ పేసర్ మహ్మద్ ఆమిర్ కూడా తన సంతోషాన్ని తగ్గేదేలే మేనరిజంలో సెలబ్రేట్ చేసుకున్నాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, ముల్లర్‌పై జకోవిచ్ 6-1, 6-7 (7×9), 6-2, 6-2 తేడాతో విజయం సాధించాడు. గత రెండుసార్లు వింబుల్డన్ టోర్నీలో రన్నరప్‌గా నిలిచిన జకోవిచ్ ఈసారి టైటిల్ సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగాడు. అందుకు తగ్గట్లే తొలి మ్యాచ్‌లో ఘన విజయం సాధించాడు. ఇక గురువారం ఈవాన్?తో రెండో మ్యాచ్ ఆడనున్నాడు.



# తడబడుతున్న టీమిండియా..

## టీ బ్రేక్ సమయానికి స్కోర్ మూడు వికెట్ల నష్టానికి 182/3

ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా తడబడుతున్నది. ఎడ్జ్‌బాస్ట్ టెస్టులో తొలిరోజు టీ బ్రేక్ సమయానికి టీమిండియా మూడు వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. ప్రస్తుతం కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 42 పరుగులు, వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ 14 పరుగులతో క్రీజులో ఉన్నాడు. టాస్ ఓడిపోయి బ్యాంటింగ్‌కు వచ్చిన టీమిండియాకు ప్రారంభంలోనే వోక్స్ షాక్ ఇచ్చాడు. టీమిండియా 15 పరుగుల వద్ద కేఎల్ రాహుల్ అవుట్ అయ్యాడు. కేఎల్ రాహుల్ కేవలం రెండు పరుగులకే పెవిలియన్ చేరాడు. ఇన్నింగ్స్ తొమ్మిదో ఓవర్‌లో వోక్స్ వేసిన బంతిని డిఫెండ్ చేసే ప్రయత్నంలో రాహుల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత కరుణ్ నాయర్-జైస్వాల్ కలిసి 90 బంతుల్లోనే 80 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ క్రమంలోనే జైస్వాల్ అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నారు. టీమిండియా స్కోర్ 95 పరుగులకు చేరిన సమయంలో బ్రైడన్ కార్స్ బౌలింగ్‌లో హ్యారీ బ్రూక్స్‌కు క్యాచ్ ఇచ్చి కరుణ్ నాయర్ అవుట్ అయ్యాడు. నాయర్ 50 బంతుల్లో ఐదు ఫోర్ల సహాయంతో 31 పరుగులు చేశాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, జైస్వాల్ ఇద్దరు కలిసి స్కోర్‌ను 150 దాటించారు. కొద్దిసేపటికే బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో జైస్వాల్ అవుట్ అయ్యాడు. తృటిలో జైస్వాల్ సెంచరీని చేజార్చుకున్నాడు. 107 బంతుల్లో 13 ఫోర్ల సహాయంతో 87 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. జైస్వాల్-గిల్ జోడీ మూడో వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ప్రస్తుతం గిల్, పంత్ క్రీజులో ఉన్నారు.



# టీమ్ఇండియా క్రికెటర్లకు అలెర్ట్


## హెూటల్ నుంచి బయటకు రావొద్దని పోలీసుల ఆర్డర్!



అండర్సన్- తెందుల్కర్ టెస్టు సిరీస్‌లో రెండో మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. బిర్మింగమ్?లోని ఎడ్జ?బాస్టన్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. అయితే ప్రస్తుతం బర్మింగమ్‌లో ఉన్న భారత క్రికెటర్లను భద్రతాపరమైన కారణాలతో హెూటల్ నుంచి బయటకు రావొద్దని అక్కడి పోలీసులు సూచించారు. ప్రస్తుతం ఇది క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇంగ్లాండ్ పర్యటనలో రెండో టెస్టు నేపథ్యంలో టీమ్ఇండియా క్రికెటర్లు ఇప్పటికే బర్మింగమ్ చేరుకున్నారు. ఈ క్రమంలో మంగళవారం బర్మింగ్‌హామ్ నడిబొడ్డున సెంటినరీ స్క్వేర్‌లో అనుమానాస్పద వస్తువు కనిపించడంతో భారత క్రికెట్ జట్టును హెూటల్ లోపలే ఉండాలని పోలీసులు కోరారు. ఈ విషయాన్ని బీసీసీఐ వర్గాలు కూడా ధ్రువీకరించాయి. అనుమానాస్పద వస్తువు కారణంగా సెంటనరీ స్క్వేర్‌ను ఆధీనంలోకి తీసుకున్నట్లు బర్మింగ్‌హామ్ సిటీ సెంటర్ పోలీసులు తెలిపారు. అలాగే సమీపంలో పలు భవనాలను ఖాళీ చేయించామని ఆ వైపు రావొద్దని పోలీసులు కోరారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు తమ హెూటల్ సమీపంలో తిరిగే అవకాశం ఉండడంతో ముందు జాగ్రత్తగా వారిని బయటకు రావొద్దని కోరారు. మంగళవారం కెప్టెన్ శుభమన్ గిల్ సహా 8మంది ఆటగాళ్లు ఎడ్జ్‌బాస్టన్‌లో ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొనగా మిగిలిన 10 మంది విశ్రాంతి తీసుకున్నారు. గంట తర్వాత సెంటినరీ స్క్వేర్‌లో నిర్బంధం ఎత్తేశామని రాకపోకలకు అనుమతిస్తున్నట్లు పోలీసులు సోషల్ మీడియాలో ప్రకటించారు.



## యోగి ఆదిత్యనాథ్‌పై బయోపిక్.. టీజర్ రిలీజ్




ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా ఓ సినిమా రాబోతుంది. 'అజయ్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఎ యోగి' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాకు రవీంద్ర గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. యోగి పాత్రలో బాలీవుడ్ నటుడు అనంత్ జోషి యోగి కనిపించబోతున్నాడు. పరేష్ రావాల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రముఖ రచయిత శాంతను గుప్తా రాసిన 'ది మాంక్ హూ బికేమ్ చీఫ్ మినిస్టర్' అనే పుస్తకం ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఆగస్టు 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన యోగి భారతదేశంలో అత్యంత ప్రభావ వంతమైన రాజకీయ నాయకులలో ఒకరిగా ఎలా ఎదిగారు అనేది ఈ సినిమా ద్వారా చూపించబోతున్నారు మేకర్స్.

## టాలీవుడ్‌లోకి గ్రాండ్ ఎంట్రీ..

సల్మాన్ ఖాన్ 'భజరంగీ భాయిజాన్' సినిమాలో మున్నీగా తన నటనతో యావత్ దేశాన్ని ఆకట్టుకున్న హర్షాలీ మల్హోత్రా ఇప్పుడు ఒక బంపర్ ఆఫర్‌ను దక్కించుకుంది! నందమూరి బాలకృష్ణ హీరోగా తెరకెక్కుతున్న 'అఖండ 2' చిత్రంలో ఈ యువ నటి కీలక పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాలో హర్షాలీ 'జనని' అనే పాత్రలో నటిస్తుందని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాతో ఆమె టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుండటం విశేషం. 'భజరంగీ భాయిజాన్' తర్వాత చాలా కాలం సినిమాలకు దూరంగా ఉన్న హర్షాలీ, ఇప్పుడు బాలకృష్ణ లాంటి స్టార్ హీరో సినిమాతో తిరిగి రావటం, అది కూడా తెలుగులో డెబ్యూ చేయటం ఆమె అభిమానులకు సంతోషాన్ని కలిగిస్తోంది. 'అఖండ 2'లో ఆమె పాత్ర ఎలా ఉండబోతోంది, బాలకృష్ణతో ఆమె సీన్స్ ఎలా పండాయో చూడటానికి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో సంయుక్తా మీనన్, ఆది కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేయగా.. రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది.

## సిక్స్‌తో పెళ్లి ఖరాబ్ ఆమిర్ ఖాన్



సిక్స్ కారణంగా తన పెళ్లి ఖరాబ్ అయిందంటూ అందర్నీ నవ్వుల్లో ముంచెత్తారు బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్. భారత్, పాకిస్థాన్ జట్లు తలపడుతున్నాయంటే చాలు అందరూ టీవీలకు, ఫోన్లకు అతుక్కుపోతారు. క్రికెట్ చరిత్రలో బద్ద శత్రువులు ఎవరు అంటే చెప్పుకునేది భారత్ పాకిస్తాన్ జట్లు అంటారు ఎవరు ఐన. ఈ రెండు జట్ల మధ్య జరిగే మ్యాచ్లకు ఓ రేంజ్‌లో ఫాలోయింగ్ ఉంది. సామాన్యుల నుంచి సెలెబ్రిటీల వరకు ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ అంటే చాలు స్టేడియాలకు పోటెత్తుతారు. ఆ అవకాశం లేకుంటే టీవీలు, మొబైల్స్‌లో చూస్తారు. ఆఫీసులు, వ్యాపారాలు మానుకొని మరీ మ్యాచులు చూసేవారూ ఉన్నారు. అలాంటి భారత్-పాక్ మ్యాచ్ వల్ల, ఆ పోరు లోని ఓ ప్లేయర్ కొట్టిన సిక్స్ వల్ల తన పెళ్లి ఖరాబ్ అయిందని అంటున్నారు బాలీవుడ్ టాప్ హీరో ఆమిర్ ఖాన్. 1986, ఏప్రిల్ 18 వ తేదీ. ఆ రోజు నా పెళ్లి జరుగుతున్నా రోజన్నారు అమీర్. అదే రోజు భారత్-పాకిస్థాన్ కి షార్జాలో జరిగిన మ్యాచ్ లో భారత్ పాకిస్తాన్ పై విజయం వైపు పరుగులు తీస్తోందన్నారు. నా పెళ్లి అనందం ఒకపక్క, మ్యాచ్ గెలుపు ఆనందంతో అందరూ సంతోషంగా వున్నాము. కానీ ఆఖరి క్షణంలో జావేద్ మియాందాద్ సిక్స్ కొట్టాడు. చివరి బంతికి సిక్స్ కొట్టి పాక్ ను గెలిపించాడు మియాందాద్. మ్యాచ్ భారత్ దేనని అంతా అనుకున్నాం, గెలుపు మనదేననే ధీమాతో ఉన్నాం, కానీ ఆఖరి బంతికి అనూహ్యంగా సిక్స్ కొట్టాడు మియాందాద్. పెళ్లి అయిందనే సంతోషంలో ఉన్న మేం ఆ సిక్స్ వల్ల చాలా బాధపడ్డాం. ఒకవేళ పాక్ ను మనం ఓడించి ఉంటే మా సంతోషం రెట్టింపు అయ్యేది అని ఓ పాడ్‌కాస్ట్‌లో ఆమిర్ చెప్పుకొచ్చారు. తన పెళ్లయిన కొన్నేళ్ల తర్వాత ఓ రోజు ఫ్లైట్‌లో మియాందాద్‌ను కలిశానని, మీ వల్లే నా పెళ్లి ఖరాబ్ అయిందని చెప్పానని ఆమిర్ పేర్కొన్నారు. మీరు చేసింది కరెక్ట్ కాదు ఆ ఒక్క సిక్స్ మమ్మల్ని బాధ లోకి నెట్టేసిందని చెప్పానని బయటపెట్టారు.

## మమ్ముట్టి సినీ జీవితంపై పాఠ్యాంశం

మలయాళ దిగ్గజ నటుడు మమ్ముట్టి అరుదైన ఘనతను దక్కించుకున్నాడు. మమ్ముట్టి సినీ జీవితంను కేరళలోని ఒక కాలేజీ పాఠ్యాంశంగా చేర్చింది. కేరళలోని ఎర్నాకుళంలో ఉన్న చారిత్రక మహారాజాస్ కాలేజీ తన బీఏ ఆనర్స్ (నాలుగేళ్ల) కోర్సును సవరిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా మలయాళ సినీ దిగ్గజం మమ్ముట్టితో పాటు, ప్రముఖ సామాజిక సంస్కర్త దక్షాయణి వేలాయుధన్, అలాగే నిరాశ్రయులైన మహిళల కోసం కృషి చేసిన తపస్విని అమ్మ వంటి అనేక మంది ప్రముఖుల జీవితాలు, వారి కృషిని పాఠ్యాంశాలుగా చేర్చింది. కొత్తగా చేసిన ఈ మార్పులు 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలులోకి రాబోతున్నాయి. బీ.ఏ ఆనర్స్ రెండవ సంవత్సరం విద్యార్థులకు "హిస్టరీ ఆఫ్ మలయాళం సినిమా" పేరిట ఈ సిలబస్‌ను భోధించనున్నారు.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com